## సచిన్ మాట విని తప్పు చేశా..

భారత క్రికెట్ చరిత్రలో 'ది వాల్'గా పేరుగాంచిన రాహుల్ ద్రవిడ్, తన కెరీర్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తాను చేసిన ఒకే ఒక పెద్ద తప్పు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ సలహాను పాటించడమేనని, ఆ నిర్ణయం పట్ల ఇప్పటికీ విచారం ఉందని తెలిపాడు. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ద్రవిడ్ ఈ చేదు జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నాడు.


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక






సూర్యాపేట | ఆదివారం | 24-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:155 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### ఆపరేషన్ సిందూర్' తర్వాత

## భ్రమల్లో ఉండొద్దు

- పాక్‌ను డంపర్ ట్రక్‌తో పోల్చిన ఆ దేశ ఆర్మీ చీఫ్... రాజ్‌నాథ్ సింగ్ ఘాటు కౌంటర్
- పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు స్పందన
- భారత్‌ను మెర్సిడెస్, పాక్‌ను డంపర్‌తో పోల్చడంపై తీవ్ర విమర్శలు
- భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని విదేశీ కంపెనీలకు ఆహ్వానం

న్యూఢిల్లీ,ఆగస్టు23,(నిజం చెపుతాం)పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రస్థాయిలో స్పందించారు. భారత్‌ను మెర్సిడెస్ కారుతో, తమ దేశాన్ని డంపర్ ట్రక్కుతో పోల్చడం పాకిస్థాన్ వైఫల్యానికి నిలువుటద్దమని ఆయన ఘాటుగా బదులిచ్చారు. ఇది హాస్యాస్పదం కాదని, అది వారి చేతకానితనాన్ని వారే ఒప్పుకోవడం లాంటిదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఫ్లోరిడాలో పాకిస్థాన్ డయాస్పోరాతో మాట్లాడుతూ, "భారత్ మెర్సిడెస్ కారులా దూసుకెళ్తోంది, మేము కంకర లోడుతో ఉన్న డంపర్ ట్రక్కు లాంటి వాళ్లం.కారును ట్రక్కు ఢీకొంటే ఎవరికి నష్టం?" అని మునీర్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

### రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు

## సృష్టించాలి

### అంతరిక్ష రంగంలో ప్రైవేట్‌కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,ఆగస్టు23,(నిజం చెపుతాం) భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.

### సిరిసిల్ల నేతన్నలకు

## అండగా నిలవండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ



రాజన్న సిరిసిల్ల: సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలన్నారు సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు(. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సుదీర్ఘ లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ . యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు.



### ఉత్తరాఖండ్‌లో మళ్లీ


## క్లౌడ్ బరస్ట్..

### చమోలీలో జల విలయం.. బాలిక మృతి

- ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో విరుచుకుపడిన మేఘ విస్ఫోటనం
- భారీ వరదలతో సర్వం జలమయం, బురదలో కూరుకుపోయిన ఇళ్లు
- శిథిలాల కింద చిక్కుకుని ఓ బాలిక మృతి చెందినట్లు అనుమానం
- మరొక వ్యక్తి గల్లంతు.. ముమ్మరంగా సహాయక చర్యలు

ఆగస్టు23,(నిజం చెపుతాం)

ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో గత రాత్రి మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని నింపింది. ఆకస్మిక వరదలు, భారీగా కొట్టుకొచ్చిన బురద, శిథిలాల కారణంగా జిల్లా అతలాకుతలమైంది. ఈ ఘటనలో ఓ బాలిక శిథిలాల కింద చిక్కుకుని మృతి చెందినట్టు అనుమానిస్తుండగా, మరొక వ్యక్తి గల్లంతయ్యాడు.చమోలీ జిల్లాలోని థరాలీ ప్రాంతంలో ఈ విపత్తు సంభవించింది. భారీ వర్షం కారణంగా థరాలీ మార్కెట్, కోట్‌దీప్, తహసీల్ కాంప్లెక్స్ సహా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లు, ఎస్డీఎం నివాసంతో పాటు అనేక భవనాల్లోకి బురద నీరు పోటెత్తింది. తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నిలిపి ఉంచిన అనేక వాహనాలు శిథిలాల కింద కూరుకుపోయాయి. పట్టణంలోని వీధులన్నీ చెరుసమీపంలోని సగ్వారా గ్రామంలో ఓ బాలిక శిథిలాల కింద చిక్కుకుపోవడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. వరద ఉద్ధృతికి ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వులను తలపించాయి.




### అనిల్ అంబానీ నివాసాల్లో

## సీబీఐ దాడులు

- ఎస్బీఐకి రూ.2,000 కోట్లకు పైగా మోసం కేసు
- ముంబైలోని పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- ఇటీవలే అనిల్ అంబానీని విచారించిన ఈడీ
- ఆర్‌కామ్‌ను 'ఫ్రాడ్'గా ప్రకటించిన ఎస్బీఐ


### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా

## ఎగురవేయాలి

### జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి

- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన
- జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి: పొన్నం ప్రభాకర్
- ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు





### మంచి మిత్రుడిని

## కోల్పోయాను

- సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళు లర్పించిన దత్తాత్రేయ
- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన వైనం

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిద్ధాంతాలు వేరైనా సురవరం తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని, ఆయనను కోల్పోవడం వ్యక్తిగతంగా తీరని లోటని ఆవేదన చెందారు. సురవరం భౌతికకాయానికి దత్తాత్రేయ పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ఏపీ డీజీపీకి మానవ హక్కుల

## సంఘం నోటీసులు


- తిరుపతి డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక సందర్భంలో ఘటనపై నోటీసులు
- వైసీపీ ఎంపీ గురుమూర్తి ఫిర్యాదుపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ




తిరుపతి డిప్యూటీ మేయర్ ఉప ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలపై ఏపీ డీజీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) నోటీసులు జారీ చేసింది. ఎస్వీయూ క్యాంపస్‌లో జరిగిన హింసపై ఆరు వారాల్లో నివేదిక సమర్పించాలని డీజీపీని ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా రౌడీ మూకలు తమపై దాడి చేశారని, నిందితుల పేర్లతో ఫిర్యాదు.

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు

- కర్ణాటక, మహారాష్ట్రలలో భారీ వర్షాలతో కృష్ణానదికి పోటెత్తిన వరద
- జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లే వదులుతున్న అధికారులు
- ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వెళుతున్న 3 లక్షల క్యూసెక్కులకు పైగా నీరు



ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది. నదికి వరద పోటెత్తడంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా నీరు వచ్చి చేరుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టుకు ఉన్న 37 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులోకి 3,77,000 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా, అధికారులు దాదాపు అంతే స్థాయిలో అంటే 3,69,874 క్యూసెక్కుల నీటిని 37 గేట్లు, విద్యుత్ కేంద్రం నుంచి కాలువల ద్వారా కిందకు వదులుతున్నారు. ఈ సీజన్‌లో జూరాల గేట్లు ఎత్తడం ఇది పదోసారికి పైగా కావడం గమనార్హం.

### ఓపెన్ ఏఐకి హైదరాబాద్

## సరైన ప్రవేశ ద్వారం



- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- వచ్చే నెల భారత్ కు వస్తున్న ఓపెన్ ఏఐ సీఈవో
- హైదరాబాద్ వచ్చేయండి.. ఓపెన్ ఏఐ సీఈఓకు కేటీఆర్ ఆహ్వానం

హైదరాబాద్,ఆగస్టు23,(నిజం చెపుతాం) ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ రంగంలో సంచలనం సృష్టిస్తున్న చాట్‌జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్ ఏఐ' భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రతిపాదన చేశారు. భారత్‌లో తమ తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్‌కు ఆయన బహిరంగంగా విజ్ఞప్తి చేశారు.వచ్చే నెలలో శామ్ ఆల్ట్‌మన్ భారత పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా, భారత్‌లో కృత్రిమ మేధస్సు (%ూ×%) వినియోగం అద్భుతంగా ఉందని, గత ఏడాదితో పోలిస్తే చాట్‌జీపీటీ వాడకం నాలుగు రెట్లు పెరిగిందని ఆల్ట్‌మన్ ఇటీవల 'ఎక్స్' వేదికగా ప్రశంసించారు. ఆయన పోస్ట్‌కు స్పందించిన కేటీఆర్, హైదరాబాద్‌కు రావాల్సిందిగా ఆల్ట్‌మన్‌ను ఆహ్వానించారు.

# సురవరం మరణం వామపక్ష ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



సంస్థాన్ నారాయణపురం,అగష్టు23,(నిజం చెపుతాం): సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి,మరణం సిపిఐ పార్టీకి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు.శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం చిత్రపటానికి స్థానిక మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ నేపధ్యం లో గాలయ్య మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్నప్పటినుండే వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరి అంచెలు గా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి దానిని సాధించారు.అదేవిధంగా నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులుగా ఉండి అనేక స్టాండింగ్ కమిటీలకు చైర్మన్ గా ఉండి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం మరియు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం,చట్టం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అదే విధంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని విజయవంతంగా నడిపించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ని ఏర్పాటు చేస్తామని ప్రకటించి న నేపథ్యంలో గిరిజనులను సమీకరించి ఢిల్లీ వీధిలో ధర్నా నిర్వహించి అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతంలో రాకుండా చేశారు.సురవరం భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన ఆదర్శాలను ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి వారు కలలుగన్న సమాజం కొరకు పనిచేస్తామని తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య,కలకొండ సంజీవ,మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య,పల్లె మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రుద్ర రాములు,కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,ఏపూరి సతీష్,అక్బర్ అలీ, మందుగుల బాలకృష్ణ,జక్కిడి చంద్రారెడ్డి,కుక్కల నరసింహ్మ, బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం,ముత్యాల అంజయ్య,పందుల యాదగిరి,పందుల వెంకటయ్య, సింగపంగ ఒమల్లయ్య,మోగదాల సత్తయ్య,ఎర్రోళ్ల లింగయ్య,భీమనపల్లి గాలయ్య,పల్లె గోపాల్ రెడ్డి,సుక్క చంద్రయ్య,పాక జంగయ్య, చిలువేరు పెంటయ్య,చింతకింది ముత్తయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు ఉత్సవం





### - బొబ్బిళ్ళ మురళి చైర్మన్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ

చౌటుప్పల్,ఆగస్టు23(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా 30 రోజులు దేవాలయంలో ప్రతినిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,గోత్రనామార్చిన కార్యక్రమాలు నిర్వహించుకుని మొదటి శుక్రవారం కుంకుమార్చన,మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకోవడం జరిగింది.శనివారం ఉదయం నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము,లక్ష బిల్వార్చన కార్యక్రమం వేద పండితులచే భక్తుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా చౌటుప్పల ఆర్యవైశ్య సంఘం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి-సంధ్యా దంపతులు,మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేష్,వర్కాల వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ,ఉప్పల కృష్ణ కుసుమ దంపతులు,మంచికంటి భాస్కర్ గుప్తా ప్రమీల దంపతులు, సుర్వి నరసింహ గౌడ్,పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,డాక్టర్ ఉజ్జీనీ మంజుల,సందగళ్ల విజయ సతీష్ గౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు,నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీను,కామిశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు,కొసనం రామ్ రెడ్డి అనురాధ దంపతులు,బొడిగ బాలకృష్ణ ,గుజ్జుల రవీందర్ రెడ్డి, విఎల్ కె శ్రీనివాస్ గుప్తా,సింగర్ కొండ శ్రీనివాస్,సముద్రాల వాణి,ఉప్పల కేదార్నాథ్,వీరమల్ల సూర్యనారాయణ,దాడి పద్మ,కీర్తన,పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు,కాసుల కౌసల్య,వర్కాల మంజుల,పబ్బు మౌనిక,రాజపేట శ్రీలత,బొడ్డు నిర్మల,అరుణ భూపాల్ చారి, తదితర మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మార్గమధ్యలో పెద్ద గుంత

### - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

సంస్థాన్ నారాయణపురం,అగష్టు23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం నారాయణపురం నుండి చౌటుప్పల్ కి వెళ్లే మార్గంలో శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం ముందు రోడ్డు మలుపులో పెద్ద గుంత ఏర్పడింది.నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డులో గుంత వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని,ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక యువకులు,వాహనదారులు వాపోతున్నారు.సత్వరమే సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు బొమ్మ గోని రఘు గౌడ్,వీరమల్ల వెంకటేష్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.



# ఈ నెల 25న ఇందిరా పార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష



### - ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి
### - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి లేకుంటే యుద్ధమే

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 23(నిజం చెపుతాం)బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 25న ఇందిరా పార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్,సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి లేకపోతే యుద్ధమే బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నార మ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓరోలేరా ఇదేనా మీ ప్రజాపాలన బీసీలు రాజకీయంగా 14% దాటలే ఉద్యోగ పరంగా 12శాతం దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సామాజిక వేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం,శ్రీరామ్,వైష్ణవి,భాస్కర్, శిరీష,ఉమా,మహాలక్ష్మి, రమణ,రమాదేవి,ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల మధ్య వినాయక చవితి నవరాత్రులు నిర్వహించుకోవాలి

### - అడవిదేవులపల్లి మండల తహసీల్దార్ రాగ్య నాయక్

అడవిదేవులపల్లి:ఆగస్టు 23(నిజం న్యూస్)అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాగ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల్లో వినాయకచవితి నిర్వహణ అత్యంత పకడ్బందీగా ఎటువంటి అవాంఛాయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు.ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని కృష్ణనది తీరాన కూడా నిమజ్జనానికి వెళ్ళే భక్తులకు అసౌకర్యానికి గురి కాకుండా పూర్తిగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అటువైపు రాజకీయ పార్టీల నాయకులకు కూడా గ్రామాల్లో అన్నదమ్ముల వలె కలిసిమెలసి ఉంటూ కులమత భేదం లేకుండా అందరూ ఐకమత్యంతో వినాయక చవితి నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ ,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, నాయకులు పెద్దింటి కొండలు కుర్ర శ్రీను, జయలాల్, లాలు నాయక్,ఇట్టే కోటేశ్వరావు సోమగాని రవి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన న్యూ విజన్ విద్యార్థిని

నకిరేకల్ ఆగస్టు 23 ( నిజం చెపుతాం )21-08-2025 తేదీన నల్లగొండ అభినవ్ స్టేడియంలో నిర్వహించిన నల్లగొండ జిల్లా స్థాయి పదవ జూనియర్ అథ్లెటిక్స్ మీట్( అండర్ 16) 600 మీటర్స్ రన్నింగ్ విభాగంలో తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని మామిడి మధుప్రియ తండ్రి యాదగిరి జిల్లా స్థాయిలో ద్వితీయ స్నానం సాధించి రాష్ట్రస్థాయిలో తరుపరి జరిగే అథ్లెటిక్స్ కు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ తెలియజేశారు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఎం మధుప్రియ ను పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ తమ పాఠశాల మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయానని తన అనుభవాన్ని తెలియచేసింది




# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

### - సీఐ మన్మధ కుమార్
### - బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు

చౌటుప్పల్,ఆగస్టు23 (నిజం చెపుతాం): రోడ్డు ప్రమాదాలు,అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరం అవుతున్న నేపథ్యంలో అటువంటి వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపారు.శనివారం పురపాలక కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణదాతలు చేసిన వారు అవుతారని అన్నారు.రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్,బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జి స్వర్ణలత,కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి,ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్,అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మి,మురళి,సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో అభిషేక పూజలు

### - దేవాలయ వ్యవస్థాపక కుటుంబాలచే ప్రత్యేక అభిషేక కార్యక్రమం

చౌటుప్పల్,ఆగస్టు23 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని మారుతీ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేక పూజలు ఘనంగా జరిపారు.శ్రావణమాస ముగింపు శనివారాన్ని పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబీకులైన ముత్యాల సత్తిరెడ్డి,ముత్యాల లక్ష్మారెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి,ముత్యాల హనుమంత రెడ్డి,ముత్యాల రామ నరసమ్మ,ముత్యాల పుష్పలత, ముత్యాల ధనలక్ష్మి,సామెడి రాఘవరెడ్డిలు అభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయం ఎంతో మహిమ కలిగిన ఆలయం అన్నారు.కోరిన కోరికలను నెరవేరుస్తూ ఆంజనేయ స్వామి భక్తుల హృదయాలలో నిలిచిపోయారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇకపై కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.భక్తులు సైతం భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్తా,మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్ కుమార్,పోలోజు శ్రీధర్ బాబు,బొడిగె బాలకృష్ణ, ఆలయ ప్రతినిధులు గోశిక బిక్షపతి,నామని వీరేశం,ఎన్నం బాలరాజు,కలకుంట్ల శివ,కర్నాటి జనార్ధన్,అనమోని చంద్రయ్య, కొలను రామదాసు,తిరందాసు జగన్నాథ్,బొడిగ భాస్కర్,గోశిక ప్రభాకర్,సుంకి రవి,గుర్రం బాలరాజు,అనంతుల నరసింహ,నల్ల జంగయ్య, రాము,గర్దాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పి ఈ టి మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నకిరేకల్ ఆగస్టు 23( నిజం చెపుతాం ) శనివారం ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు ( పి ఈ టి ) బండారు మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 20000 ఇరువై వేల రూపాయలు మండారి అశోక్ ఎస్ ఐ కల్లూరి రవి గౌడ్ ఎస్ ఐ బాలిశెట్టి గూడెం చెరువు పదివేల చొప్పున అందజేశారూ



# సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు

**ం-సిపిఐ**

వలిగొండ ఆగస్టు 23 (నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి 10 గంటలకు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సంతాప సభకు మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అధ్యక్షత వహించగా... సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్ననాటి నుండి విద్యార్థి, యువజన ఉద్యమాలలో తనదైన ముద్ర వేశారు. కమ్యూనిస్టు రాజకీయాల్లో అలవర్చుకొని జాతీయ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. 1998, 2004 వరకు రెండు పర్యాయాలు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా కొనసాగారు. ఎంపీగా ఉన్నప్పుడు అనేక చట్టాలు అమలు జరిగాయని, ప్రధానంగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం అమలు చేశారని అన్నారు. ఈ చట్టాల ద్వారా అట్టడుగు ప్రజలకు ఎంతో ఉపాధి చూపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి



,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు శీలం స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీననివాస్, సిపిఐ మండల సమితి నాయకులు బాలగోని సత్యనారాయణ, బొడిగె సుదర్శన్, పులిపలుపుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, కట్ల యాదగిరి, అంబటి అంజయ్య, పారుపల్లి నరసింహ, ఎడవెల్లి వేమన్న, సిపిఎం నాయకులు గర్దాసు నరసింహ, వేముల సురేందర్, శీలం ఇంద్ర, బత్తిని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సి పీ ఎస్ ను రద్దుచేసి ఓపి చేసిన అమలు చేయాలనీ తపస్ నేతల డిమాండ్

ఆలేరు ఆగస్టు 23 (నిజం చెపుతాం) తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా శ్రీ శనివారం ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉమాశ్రీ మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలనీ లేకపోతే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం ప్రారంభిస్తామని వెల్లడించారు. తదనంతరం పెండింగ్ డీఏ, పీఆర్సీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దు ద్వారా ఇవ్వాలని,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయినులకు ఎంటీఎస్ ఇవ్వాలని,అలాగే కేర్ టేకర్ లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పల్ల




రామకృష్ణారెడ్డి,జిల్లా బాధ్యులు కే.సుభాషిణి వెంకటేశ్వర్లు,దూడల వెంకటేశ్,జైని వెంకటేశ్వర్,సైదారావు,మండల బాధ్యులు రాఘవరెడ్డి,కల్పన,యెడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు..





**- సిపిఐ జిల్లా కార్యాలయంలో సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 23(నిజం చెపుతాం)సిపిఐ అగ్ర నాయకులు సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పార్లమెంటేరియన్ నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సురవరం సుధాకరరెడ్డి గారి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి,భారత కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల సీపీఐ కార్యాలయంలో ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండాను అవనంతరం చేశారు. అనంతరం జిల్లా కార్యాలయం మరియు వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ...మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు,పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్ రెడ్డి. తెలంగాణ వైతాళికుడు,గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్ రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు. ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా,అనంతరం కాలంలో ఎస్ఎఫ్,వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి,యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి,యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి,విషయ స్పష్టత కలిగిన వక్త,ఒకతరం విద్యార్థి,యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకర్ రెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చెడే చంద్రయ్య,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్,ఏశాల అశోక్,బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం,కల్లేపల్లి మహేందర్,దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ల మచ్చగిరి,గనబోయిన వెంకటేష్,కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్,నాయకులు ఉడుత రాఘవులు,చింతల మల్లేష్,చింతల పెంటయ్య,బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బేగరి భూమయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును శనివారం రోజు లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్, టిఆర్ఎస్వి నాయకులు అశోక్ రెడ్డి, చింటూ నరేష్, రాజు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**- గణేష్ ఉత్సవాలలో %ణజీ% లకు అనుమతి లేదు:**

**- పోలీసు నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి**

**- విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23 ( నిజం చెపుతాం)ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసుశాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ %ఫ్ట్రజూం://జూశీశ్రీఱఎవ-జూశీతీఖశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ/ఱఅసవఞ.ఫ్ఞఎ% ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు



చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. నారాయణపేట జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వాహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.

# విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ టౌన్ శనివారం రోజు జిల్లా పరిషత్ హైస్కూల్ నారాయణ ఖేడ్ పాఠశాలలోని 875 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించడంతోపాటు కెరీర్ గైడెన్స్ ,ప్రయాణ భద్రత, నారీ శక్తి తదితర అవగాహన నిర్వహించడానికి వచ్చేసిన శాసనసభ్యులు సంజీవరెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఉమా హారతి సబ్ కలెక్టర్, డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేసి, పి.అనుపమ రెడ్డి ఉమెన్స్, చైల్డ్ రైట్స్ అడ్వకేట్ పాఠశాల జిహెచ్ఎం కిషోర్ పాల్గొన్నారు .. విద్యాభివృద్ధి తోనే సమాజాభివృద్ధి సాధ్యమని అందుకోసం తాను కృషి చేస్తుంటానని నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలు ముందున్నారని అందుకే ఓపెన్ డిగ్రీ ఐటిఐ లాంటి కళాశాల కోసం కృషి చేస్తున్నానన్నారు . పాఠశాలలో చదవడం నాకు ఆనందంగా ఉందని మీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు మరియు డిగ్రీ ఫౌండేషన్ రావడానికి కృషి చేసిన చంద్రశేఖర్ ఆచార్య కృషిని ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ విద్యార్థులు షారికం సుదీర్ఘంగా ఉండి ఆత్మ చేతన్యంతో అన్ని విషయాలు ముందు ఉండాలని రోడ్డు రవాణా భద్రతలను మరియు డ్రగ్స్ లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అందుకు మీరంతా ఉన్నత విద్యావంతులు కావాలని వారు కోరారు . విద్యార్థి దశలోనే తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ప్రతిభను పెంపొందించుకోవాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలను మెచ్చి డిగ్నిటీ డ్రై ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేస్ గారి మిత్రబృందం 30 వేలను పాఠశాలకు బహుమానంగా అందించారు. అదేవిధంగా అమ్మాయిలకు ఆరోగ్య సామాగ్రిని అందించారు . రాబోవు రోజుల్లో పాఠశాలను దత్తత తీసుకుంటామని ఈ సందర్భంగా డిగ్నిటీ ఫౌండేషన్ వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరెడ్డి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తోపాటు నాయకులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య,వెంకటరావు రాజశేఖర్ దన్సింగ్, సంగ్రామ్ రాజయ్య జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దుకై ఆగస్టు 23 చీకటి రోజుగా తపస్ ఆధ్వర్యంలోఉపాధ్యాయుల నిరసన గళం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23(నిజం చెపుతాం) శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఆగస్టు 23... శనివారం టాపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ 2014 ఆగస్టు 23న జీవో 28 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పాలిట గొడ్డలి పెట్టు లాంటి సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగిందని ఈ రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చీకటి రోజుగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలను ధరించి పాఠశాల స్థాయిలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పాలకులు ఎన్నికల సమయంలో వంద రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు భారతిమరియు ఉపాధ్యాయ బృందము విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ మంగళ శశిరేఖ లక్ష్మణ్ ప్రతాప్ రఘు రామ్ రెడ్డి శ్రీదేవి శిరీష బాలకృష్ణ విశ్వనాథ్ రెడ్డి పద్మజ గీత రజిత వెంకటేష్ పాల్గొన్నారు

# బిజెపి నాయకుల చాయ్ పే చర్చ

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పని చేయండి**

కేశంపేట ఆగస్టు 23 (నిజం చెపుతాం)కేశంపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులతో చెయ్ పై చర్చ కార్యక్రమంలో కేశంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఎంపీటీసీలు, జడ్పిటిసి కచ్చితంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిచే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. వారికి అండగా ఉంటానని తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తితో, నమ్మకం



కోల్పోయి భారతీయ జనతా పార్టీ వైపు ఉన్న విషయం అర్థం చేసుకొని ప్రజలతో మమేకమై ఉంటే ఈసారి కచ్చితంగా అన్ని ఎంపిటిసి జడ్పిటిసిలు బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని మండల నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసీ మోర్చా ఉపాధ్యక్షులు పసుల నరసింహ యాదవ్, మండల కన్వీనర్ కంచుకోట మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి, మండల ఉపాధ్యక్షులు చౌడం శ్రీనివాస్, యువ మోర్చా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజీ, నిర్దవెల్లి శక్తి కేంద్రం ఇంచార్జి ఆకుల గోపాల్, సీనియర్ నాయకులు దాసరి యాదయ్య, నాయకులు వేణు, మహేష్, పాల్గొన్నారు.

# ప్రీస్కూల్ లు అంగన్వాడీలకే అప్పగించాలని డిమాండ్



కేశంపేట ఆగస్టు 23(నిజం చెపుతాం)కేశంపేట మండల విద్యా అధికారి (ఎంఈఓ) కి ఈరోజు స్థానిక అంగన్వాడీ టీచర్లు, కలిసి వినతిపత్రం సమర్పించారు. చిన్నారుల పాఠశాలలు, ప్రీ ప్రైమరీలు అంగన్వాడీలకే అప్పగించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. కేశంపేట్ మండలం పరిధిలోనిగుట్టల గడ్డ తండాలో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ను అంగన్వాడి కేంద్రం కి అనుబంధం చేయాలని. అంగన్వాడీలు సంవత్సరాలుగా చిన్నారులను చూసుకుంటూ, పోషకాహారం అందిస్తూ, విద్యకు పునాది వేస్తున్నారని వారు గుర్తు చేశారు. చిన్నపిల్లల ఆప్యాయత, శ్రద్ధతో చూసుకోవడంలో అంగన్వాడీ టీచర్లకే అనుభవం, నైపుణ్యం ఉందని వారు అభిప్రాయపడ్డారు. "ప్రీస్కూల్ లు అంగన్వాడీలకే అప్పగిస్తే చిన్నారుల భవిష్యత్తు మరింత బలంగా ఉంటుంది. అంగన్వాడీలను పక్కన పెట్టి కొత్త పాఠశాలలు తెరచడం సరైన నిర్ణయం కాదు" అని స్పష్టం చేశారు. అంగన్వాడీ టీచర్లకు న్యాయం చేసి, చిన్నారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి**



నాగారం ఆగస్టు 23. నిజం చెపుతాం(గ్రామాల్లో అంటు వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి అన్నారు. శనివారం ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి,డి.కొత్తపల్లి,గ్రామాల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు విష జ్వరాలు రాకుండా ఉండాలంటే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మామిడిపల్లి గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణం చేయకపోవడంతో బజారులన్నీ బురదమయంగా మారాయని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో వీధిలైట్లు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఫణిగిరి నుండి మామిడిపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి గుంతల మయంగా మారిందని వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, వితంతు, వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు సర్వే బృందం వద్ద ఆవేదన చెందారు తెలిపారు,పాలకులు మారుతున్న ప్రజల జీవితాల్లో మార్పులు మాత్రం రావడం లేదని అన్నారు.ఓట్లప్పుడు ఉన్న శ్రద్ధ ప్రజలకు సమస్యలు వస్తే పట్టించుకునే పరిస్థితి లేదని తెలిపారు. రైతాంగానికి ఎరువులు యూరియా కొరత తీవ్రంగా ఉందని సర్వే బృందం ఎదుట వాపోయారు. రైతు ప్రభుత్వం అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గం కేంద్రమైన తుంగతుర్తికి డి కొత్తపల్లి నుండి వెళ్లాలంటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వరదలు వచ్చిన సందర్భంలో డి కొత్తపల్లి గ్రామంలోని కల్వర్టు వద్ద వరద ఉధృతి పెరగడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యానాల చంద్రారెడ్డి నగర్ లో వీధిలైట్లు వెలగకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. గ్రామాలకు ప్రత్యేక అధికారుల పాలనలో నిధులు సకాలంలో కేటాయించకపోవడంతో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులతో పాలన కొనసాగించే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పోలీసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి సిపిఎం మండల కమిటీ సభ్యులు కడియం కుమార్,గుడిపూరి వెంకటేశ్వర్లు కండే బిక్షం నాయకులు దేవరకొండ వెంకన్న, కండి పద్మ మొలకపురి వెంకన్న లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మోటివేషన్ మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం.




నేరేడుచర్ల, ఆగష్టు 23(నిజం చెపుతాం న్యూస్): శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మోటివేషన్ మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ పోలిశెట్టి శ్రీధర్ ప్రతి విద్యార్థి కి విద్యార్థి దశ అనేది చాలా ముఖ్యమైనది ఇప్పుడు వారు లక్ష్యాలు పెట్టుకొని దానిని సాధించే విధంగా సమయాన్ని అనుసరించు లక్ష్యాలు సాధించాలని విద్యార్థిని విద్యార్థులకు మోటివేట్ చేయడం జరిగింది. దీనితోపాటు ఇంపాక్ట్నారీసెల్ రీజనల్ డైరెక్టర్ యాంటీ డ్రగ్ సోల్జర్ అయినా వీరవెల్లి శ్రీలత మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు అందుబాటులో చాక్లెట్లు బిస్కెట్లు ఐస్ క్రీమ్ ల రూపంలో వస్తున్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని మాదకద్రవ్యాలకు అలవాటు పడకండి మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అని చెప్పడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం మాదక దవ్యాల ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ ముఖ్య అతిథిగా వచ్చారు.శ్రీవాణి స్కూల్ ప్రిన్సిపాల్ ఎంబీఏ సీతారాం రెడ్డి , ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పిఇటి శ్రవణ్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# చిల్కానగర్ డివిజన్ ప్రశాంత్ నగర్ లోని సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల





**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 24 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 18 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బీరప్ప గడ్డ బాలు, బంటి గౌడ్, ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, జి ఎస్ కృష్ణ స్వామి, ముత్యం రెడ్డి సుబ్బారెడ్డి, శాస్త్రి, లక్ష్మీ భూమేష్, విజయలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- మున్సిపాలిటీ పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ పలు పనులపై బిజెపి నాయకులు నిరసన వ్యక్తం-**

**- కోదాడ పట్టణ బిజెపి అధ్యక్షులు గోదేసి లక్ష్మణ్**

**-**




కోదాడ, ఆగస్టు 23 ( నిజం చెపుతాం )కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య, వీధి దీపాలు, డ్రైనేజీ పలు పనుల పై భారతీయ జనతా పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు గోదేసి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ సెంటర్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉడతా విశ్వనాథం, కోశాధికారి యాదా కిరణ్, బిజెపి సీనియర్ నాయకులు అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, సాతులూరు హనుమంతరావు, మోర్చా కన్వీనర్ కనగాల నారాయణ రావు ,జల్లా జనార్దన్ రావు, కట్టగోజు నాగేంద్ర చారి, వంగాల పిచ్చయ్య, బుర్ర నవీన్, నల్ల నాగేశ్వరరావు, గజ్జి రామ్మూర్తి, కోడుమూరు ఈశ్వరరావు, పిడతల శంకర్ రావు, తాడువాయి శ్రీనివాస్ రెడ్డి, తదితర కార్యకర్తలు బిజెపి నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 62 సర్వే నెంబర్లు భూమిని.. ఇస్తాం...





**- పోడు భూమి రైతులకు హామీ ఇచ్చిన... ఐటీడీఏ పీవో**

చర్ల ఆగస్టు 23 (నిజం చెపుతాం)లిమామిడిగూడెం లోని పోడుభూమి సర్వే నెంబర్ 62 లో గల భూమిని మూడు రైతులకు ఇస్తామని ఐటిడిఏ పీవో బి రాహుల్ హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా చర్లకు వచ్చిన ఆయనకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీసాద్వర్యంలో ఆధ్వర్యంలో మామిడిగూడెంకు చెందిన 50 కుటుంబాలు ఆయనకు వినతిపత్ర ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995 నుంచి సర్వేనెంబర్ 62 65 లో సాగులో ఉన్నామని వివరించారు మధ్యకాలంలో దుమ్ముగూడెం కు చెందిన ఫారెస్ట్ వారు అక్రమంగా భూమి లోకి వచ్చి ఆదివాసులను బెదిరించి పంటలు పీకినట్టుగా మొక్కలు తీసేసినట్టుగా కేసులు నమోదు చేశారు తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని కోరారు ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్న భూమిలోకి పోయే పరిస్థితిని ఫారెస్ట్ వారు కల్పించడం లేదని సాగులో ఉన్న భూములను గుంజుకొని అమాయకులైన ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరారు గతంలో కూడా ఫారెస్ట్ అధికారులకు గుర్తు చేశామని తెలిపారు అయినా మామిడిగూడెం కూడా చెందిన తొమ్మిది మంది మహిళలని అరెస్టు చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి ఒకరిని వదిలిపెట్టి ఇంకొకరు ఎటుపోయారో తెలవని పరిస్థితిలో ఉన్నదని ఆచూకీ దొరకడం లేదని వారు పిఓ కి వివరించారుతక్షణమే ఆ మహిళ ఆచూకీ తెలపాలని సర్వేనెంబర్ 62 65 భూములు ఆదివాసి ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు ఈ సమస్యను పరిష్కరించాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇంకో మహిళ ఆచూకీ తెలియజేయాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళనలు చేపడతామని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఈవో బి రాహుల్ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని ఫారెస్ట్ వారితో మాట్లాడతామని 65 సర్వే నెంబర్ లో ఉన్న ఎదురు విలువ ప్రకారం. రైతులకు ఫారెస్ట్ అధికారులకు సమానంగా ఇచ్చే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ తెల్లం పెంటమ్మ కొమరం సమ్మయ్య చల్లం శ్రీను శ్యామల అరుణ తెల్లం వెంకటరమణ కొమరం రామక్క తదితరులు పాల్గొన్నారు

# స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించిన షైన్ హై స్కూల్...




బోనకల్ ఆగస్టు 23 నిజం చెపుతాం స్థానిక షైన్ హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ ని నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించారు.పిల్లలు వివిధ కేటగిరీస్ కు నామినేషన్స్ వేయడం జరిగింది... ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, ఈ ఎలక్షన్స్ వల్ల పిల్లల్లో ఎలక్షన్స్ మీద అవగాహన పెరుగుతుందని, వాళ్లకు సొసైటీ పట్ల భాద్యతలు తెలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల , డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతం చేయాలని నాయకులకు దిశ నిర్ధేశం

**- జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్**



బోనకల్ ఆగస్టు 23 నిజం చెపుతాం బోనకల్ మండల కేంద్రంలో కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ .ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పార్టీ అనుసరించాల్సిన ఇది విధానాలపై సంస్థాగతంగా పార్టీ బలోపేతం గురించి నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పక్కా గృహాలు అనర్హులను అర్హులుగా ప్రకటిస్తున్నారని నిజమైనటువంటి లబ్ధిదారులు అనేకమంది ఇండ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజాధనంతో నిర్వర్తించే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలి కానీ ఆర్థికంగా ఉన్నత వర్గాలకు కాదని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని రైతుబంధు 15000 ఇస్తామని 12000 కుదించి మాట తప్పడం 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయకపోవడం కవులు రైతులకు ఆర్థిక సహాయం ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 వివాహానికి తులం బంగారం ప్రతి ఇంటిలో స్త్రీకి నెలకు 2500 హామీలన్నీ నెరవేర్చడం లేదని గద్దెనెక్కేవరకు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి తార్కానంగా అభివర్ణించారు పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు గడుస్తున్న పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన 15 ఫైనాన్స్ నిధులు ఆగిపోయాయని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సీజనల్ వ్యాధులతో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను వివరిస్తూ బోనకల్ మండల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ బోనకల్ మండల బిజెపి అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక దళిత మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ బిజెపి సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు ,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాం కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు దొంతిబోయిన సురేష్ మండల నాయకులు మరీ రామారావు ప్రవీణ్ బెజవాడ నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సంతాపూర్ గ్రామంలో పానకాల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట ఆగస్టు 23 (నిజం చెపుతాం)కేశంపేట మండలంలో ని సంతాపూర్ గ్రామంలోకేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామ శివారులో గుట్టపై వెలసిన పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలలో భాగంగా శనివారం సామూహిక వ్రతాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరైనారు,పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు,ఊరి భక్తులు కోరిన విధంగా ఆలయానికి విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు,స్వామి వార కృప అందరిపై ఉండాలని ఆయన అన్నారు, ఆలయానికి మరి ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పీటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి హాజరై లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వేద పండితులు వివరించిన పానకాల లక్ష్మీనరసింహస్వామి విశిష్టతను భక్తిశ్రద్ధలతో ఆలకించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కేశంపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గూడ వీరేశం, సంతాపూర్ మాజీ సర్పంచ్ అంజయ్య, అల్వాల్ సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్, గ్యార సురేష్, సరికొండ రమేష్, మనోహర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ధనంజయ నాయుడు ఎన్నిక.



నేరేడుచర్ల, ఆగష్టు 23/నిజం చెపుతాం న్యూస్: మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లోసూర్యాపేట జిల్లా నేరేడుచర్ల కు చెందిన ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ఎన్నికయ్యారు. హుజూర్నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరారు. ఆ తరువాత కాలములో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేకమంది కి నాట్యాభ్యాస%శీ%లో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్నగర్ పట్టణ కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేసే ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల పాలకీడు మఠంపల్లి పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ. సిపిఐ తో పాటు ఇతర వామ పక్షాల్లో పని చేసిన కమ్యూనిస్టు అభిమానులు, తిరిగి మళ్లీ ఎర్ర జండా గూటికి చేరుతున్నారని సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలు జరుగుతున్న ఈ నేపథ్యంలో తనకు రాష్ట్ర కమిటీ లో స్థానం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూనా ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, హర్ష%శీ% వ్యక్తం చేశారు

# కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిల రాజీ లేని కృషి

**- మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు.**
**- కోట్ల రూపాయల నిధులతో నియోజక వర్గ అభివృద్ధి-**
**- అభివృద్ధి లో జిల్లా లో కోదాడ అగ్ర స్థానం-**
**- కోదాడ పట్టణ ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు కృషి-**



– లక్ష్మీ పురం ఒకటవ వార్డు లో రూ. 3లక్షల ఎమ్మెల్యే నిధుల తో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ ఎర్నేని–

కోదాడ, ఆగస్టు 23 ( నిజం చెపుతాం )కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మునిసిపల్ పరిధి లోని లక్ష్మీ పురం కాలనీ 1వ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి తన నిధుల నుండి మంజూరు చేసిన 3లక్షల రూ. లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కోదాడ పట్టణం తో పాటు నియోజక వర్గం లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రైతులకు సాగు నీటి కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్ , పాఠశాల లు , అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారు. నేడు జిల్లా లో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్ర స్థానం లో ఉందన్నారు. పనుల జాతర తో నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కోదాడ పట్టణం లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. కోదాడ ప్రజలు అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. ఈకార్య క్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, లైటింగ్ ప్రసాద్,మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణ బాబు వీరబాబు, జానీ పగ్గిళ్ల వెంకన్న, రఫీ,లక్ష్మి బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు ఉన్నారు.ం

# కోలి సమాజ్ యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాస వెంకటేష్

వలిగొండ ఆగస్టు 23 (నిజం చెపుతాం) కోలీ సమాజ్ యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ రాస వెంకటేష్ ముదిరాజ్ నియమితులైన సందర్భంగా శనివారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్. ఈ కార్యక్రమంలో నెహ్రూ నాయక్, తెలంగాణ సంపత్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గంధంగూడ బండ్లగూడ జాగిర్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చండీ హోమం...





గండిపేట్, ఆగస్టు 23 (నిజం చెపుతాం): గంధం గూడ బండ్లగూడ జాగిర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. చండీ హోమం దేవాలయంలో ప్రతి నెల అమావాస్య రోజు ఘనంగా జరుగుతుంది. శనివారం ఉదయం 10.00 లకు చండీ హోమం సంకల్పం ప్రారంభం జరిగి 12.00 లకు చండీ హోమం ప్రారంభం జరిగింది. దాదాపుగా 3 గంటలు చండీ హోమం కార్యక్రమాలు జరిగాయి. వేద పండితుల మంత్రోచరణచే ఆలయ ప్రాంగణము భక్తి పరవశంతో మునిగిపోయింది. భక్తులు దాదాపుగా 200 మంది ఈ కార్యక్రమంలో అతి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు కూడా చండి హోమం 13 అధ్యాయాలు శ్రద్ధాగా విని , హోమ పూజలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ చండీ హోమం లో కంచెర్ల వెంకటేశ్ గుప్త, బిక్కుమళ్ల రామచంద్రయ్య, వెంకటరెడ్డి, మద్ది ప్రసన్న జగదీశ్ చండీ హోమం పూజా కార్యక్రమం నిర్వహించారు. రావికంటి శ్రీనివాస్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చండీ హోమ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది అన్న ప్రసాదము స్వీకరించారు.

# గంట్లవెల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు**



షాద్ నగర్ ఆగస్టు 23( నిజం చెపుతాం)బీక్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాస%శీ% పెంపొందుతాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆవ జగన్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల పోటీలలో విజయాలు, అపజయాలు సహజమని, ఓటమిని అంగీకరించడం, విజయంతో క్రమశిక్షణను నేర్చుకోవడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడతో క్రమశిక్షణ, ఓర్పు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఈ క్రీడను ఆడిన, తిలకించిన మానసిక ప్రశాంతత కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సైతం అన్ని క్రీడా అంశాలలో రాణించడం సంతోషకరమని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు భాస్కర్, రంగయ్య గౌడ్ నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, బిశ్వ రామకృష్ణ, పల్లె శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, నగరం శ్రీనివాస్, నరసింహ, కిరణ్ కుమార్ గౌడ్, ఫారూఖ్, జాను నాయక్, ఆంజనేయులు, సిద్దు, కుమార్, అంబదాస్, రాఘవేందర్, శివ కుమార్ యాదవ్, భరత్, సదా యాదవ్, కావలి కృష్ణయ్య తదితరులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు...

# ఐదవ" అంగన్వాడి సెంటర్లో కుళ్ళిపోయిన కోడిగుడ్లు.

**- చిన్నపిల్లలు,బాలింతలు, గర్భిణీ స్త్రీలకు, నాణ్యతలేని పోషక ఆహారాలు.**



నేరేడుచర్ల, ఆగస్టు 23/ నిజం చెపుతాం న్యూస్ :హూనేరేడుచర్లహూపరిధిలోని శనివారంహూఐదవ అంగన్వాడి కేంద్రంహూలో బాలింతల అంగన్వాడి పోషణ భాగంగా ఈరోజు ఒక చిన్నారి తల్లి కి అంగన్వాడి సెంటర్లో కుళ్ళిపోయిన కోడిగుడ్లు విద్యార్థులకు బాలింతలకు కోడిగుడ్లు ఇచ్చారు విద్యార్థులకు కోడిగుడ్లు ఉడకబెట్టి పొట్టు తీశాక కుళ్ళిపోయని విద్యార్థిని తల్లి తెలిపారు. పిల్లలకు బాలింతలకు ఇచ్చే కోడిగుడ్లను సెంటర్లోకి వచ్చిన గుడ్లని అంగన్వాడి సెంటర్ నిర్వాహకాలుహూపరిశీలించకుండా కాంట్రాక్టర్ తెచ్చిన గుడ్లని చూసుకోకుండా అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు చిన్న పిల్ల తల్లులకు కుల్లిపోయిన కోడిగుడ్లు ఇచ్చి అనారోగ్య పాలు చేస్తున్నారు చిన్నపిల్లల తల్లులు తెలిపారు. అంగన్వాడీ టీచర్ పుష్పనిహూవివరణ అడగగాహూనేను సెలవులో ఉన్నానండి వేరే వాళ్ళకి ఇన్చార్జి ఇచ్చారని అంగన్వాడీ టీచర్హూతెలిపారు 5 వ అంగన్వాడి సెంటర్లో కుళ్ళిపోయిన కోడిగుడ్లు గతంలో కూడా వచ్చాయనిహూ హూ ఆరోపణలుహూ హూ హూ వచ్చాయి గతంలోఅంగన్వాడిసెంటర్సూపర్వైజర్హూహూపరిష్కరించి ఇక నుంచి ఇలాంటి పరిణామం చూడకుండా చూస్తామనిహూసూర్యాపేట జిల్లా అధికారి కూడా వచ్చి పరిశీలించి అంగన్వాడి సెంటర్లకు కుళ్ళిపోయిన కోడిగుడ్లను తెచ్చే కాంట్రాక్టర్లు మందలిస్తామని చెప్పారుహూహూఅంగన్వాడి సెంటర్ లో ఇంత నిర్లక్ష్యంగా వహిస్తున్న అంగన్వాడి హూసెంటర్లపైహూహూచర్యలు తీసుకోవాలనిఅంగన్వాడి కేంద్రంలోనివిద్యార్థుల తల్లిదండ్రులుహూహూబాలింతలు పిల్ల తల్లులుహూహూకుల్లిపోయిన కోడిగుడ్లు పై అధికారులు చర్య తీసుకోవాలని వారు కోరారు.

# శ్రావణమాస పొలాల అమావాస్య ప్రత్యేక పూజలు





**- ఉప్పల్ బగాయత్ లోస్వయంభూ వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)శ్రీ కాళీ సమేత కాలభైరవాయ నమః స్వయంభూ శ్రీ కాలభైరవ ఆలయం స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు శనివారం శ్రావణమాస పొలాల అమావాస్య సందర్భంగా స్వామి వారికి ఉదయ%శీ% పంచామృత అభిషేకం, మహా హారతి, హోమము అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి సుమారు 30 జంటలు అమావాస్య హోమాలలో పాల్గొన్నారు పొలాల అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర,నారికేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం తో పాటు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆశీర్వాదాలు తీసుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచం మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ గోపాల సుధాకర్ ఏం ప్రభాకర్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి శ్రీ స్వయంబు కాలభైరవ స్వామి దేవాలయ సేవా కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో కాలభైరవ స్వామి భక్తులు ఉప్పల్ భగాయత్ వాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నా

**- కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:ఆగస్టు 23(నిజం చెపుతాం)ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆగస్ట్ 25న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కసగోని లలితలు ఆశా కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. ఆశాల సమస్యలపై ఆగస్ట్ 25 న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి (డి.ఎం.హెచ్.ఓ) మనోహర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,ఏఎన్సిల టార్గెట్లను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్



ముందు జరిగే ధర్నాలో ఆశాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప,నాయకులు పావని ,సంధ్య,జయమ్మ ,శోభ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రం నుండి గ్రామీణ ప్రాంతాలకు వరకు డబల్ రోడ్డులు వెంటనే వెయ్యాలి

**- ప్రభుత్వ కార్యాలయాలకు పక్క ప్రభుత్వ భవనాలు వెంటనే నిర్మించాలి**

**- బీజేపీ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో /స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**

మోటకొండూరు: ఆగస్టు 23(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు స్థానిక సమస్యలపై ప్రభుత్వ అధికారి తహసిల్దార్ కు వినతి పత్రమును సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ మాట్లాడుతూ...వంగపల్లి నుండి కప్రాయపల్లి గ్రామం వరకు డబల్ రోడ్డు ఆలేరు నుండి కాటేపల్లి వరకు డబల్ రోడ్ మాటూరు నుండి వయా రాయకుంటపల్లి మీదుగా మోటకొండూరు మండల కేంద్రానికి బిటి రోడ్ మోటకొండూరు నుండి చాడకు లింకు రోడ్ మోటకొండూరు నుండి ముత్యాలపల్లి మీదుగా జిల్లా కేంద్రానికి లింకు రోడ్ ఇక్కుర్తి నుండి చిన్న కందుకూరు మీదుగా నేషనల్ హైవేకు లింక్ రోడ్ వేయాలి అని మోటకొండూరు మండల కేంద్రంలో తాసిల్దార్ ఎంపీడీవో నూతన ప్రభుత్వ భవనాలు నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా మోటకొండూరు పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ



జ్యోతిరావు పూలే పాఠశాలకు పక్క భవనం నిర్మించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మోటకొండూరు మండల కేంద్రంలో నలుమూలల డబల్ రోడ్లు ఏర్పాటు చేస్తూ మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిసరి తిరుమల రెడ్డి, తండ కృష్ణ, చిర్ర రవీందర్,గాజుల బాలరాజు,అనంతల పాండు రంగా రెడ్డి,పల్లా జితేందర్ రెడ్డి,మల్ల అశోక్,దాసం నాగరాజు, రేగు మల్లేష్,గాజుల ప్రవీణ్,మహేష్,హరికృష్ణ,నాగరాజు,నరసింహ, మణికుమార్,శ్రీను,కృష్ణ క్రాంతి కుమార్,మల్లికార్జున్, పరశు రాములు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**- సీపీఐ మునుగోడు మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులు**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం**

మునుగోడు ఆగష్టు 23 (నిజం న్యూస్): సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా వర్గ సభ్యులు గురుజ రామచంద్రంఅన్నారు.సీపీఐ మునుగోడుసమితి ఆధ్వర్యంలో మునుగోడు అంబేద్కర్ సెంటర్లోచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజరామచంద్రం మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి, తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా



ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ, గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, ఏం పండు దయాకర్, వన%శీ% వెంకన్న, కట్కూరి లింగస్వామితదితరులు పాల్గొన్నారు...

# సురవరం మరణం వామపక్ష,ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

చౌటుప్పల్,ఆగస్టు23(నిజం చెపుతాం): ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత,సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య,లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సిపిఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని,2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు.నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998,2004 సంవత్సరాలలో రెండు పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు,దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని,ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం,సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు.నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని,ఆయన ఎంపీ ఉన్న సమయంలో డిండి,నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు.ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని అలాంటి నాయకుడు నేడు




మనమధ్య లేకపోడం సిపిఐ పార్టీకి,కమ్యూనిస్ట్ ఉద్యమానికి లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు. సురవరం పార్థివ దేహాన్ని హైదరాబాదులో హిమాయత్ నగర్ లో ముగ్దున్ భవన్ కు ఆదివారం ఉదయం 10:00గంటల నుండి మధ్యాహ్నం3:00 గంటల వరకు ప్రముఖుల,ప్రజల,పార్టీ కార్యకర్తల సందర్శనార్థం ఉంచుతారన్నారు.అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో ర్యాలీగా బయలుదేరి గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనార్థం అప్పజెపుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య,బోయ మంకులు,నీళ్ల బిక్షపతి,రహమాన్,బేధారకోట యాదయ్య,గంగనబోయిన నర్సింహా,ఉబ్బు దర్శన్,మేడి మహేష్, కే.ఈశ్వర్,స్వామి,ఆరుట్ల బాబు,బి.యాదయ్య,ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చౌటుప్పల్,ఆగస్టు23 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన కీర్తిశేషులు దేశగోని అంజయ్య గౌడ్ కుమారుడు దేశగోని వెంకటేశం అనారోగ్యంతో బాధపడుతున్నందున రాజీవ్ ట్రస్టు ద్వారా 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా దేశగొని వెంకటేశంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం,సెక్రటరీ నల్ల నరసింహ, కేతరాజు అచ్చయ్య,శామకూర రాజయ్య,బాబు,రావుల స్వామి,శామకూర యాదయ్య,కేతరాజు రాజు,ఊదరి మహేష్,చింతల బాలరాజు,బాలగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మసీదు గూడెం గ్రామంలో చౌటుప్పల్ మండల పరిధిలోని మసీదు గూడెం గ్రామానికి చెందిన కాటేపల్లి సత్తెమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నందున రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ



అధ్యక్షులు సూరి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రి మల్లికార్జున్ రెడ్డి,ఎడ్ల పాపిరెడ్డి,సూరి వెంకటరెడ్డి, డి.వెంకటేశం,పల్చం సాయి,పల్చం గణేష్,ఎం.మల్లారెడ్డి,వాకిటి ముత్యంరెడ్డి,జంగం యాదిరెడ్డి,ఫకీర్ రామ్ రెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి,పీ.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి కి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ నేతలు

ఆలేరు ఆగస్టు 23 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ జాతీయ కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులో కన్నుమూశారు.ఈ సందర్భంగా ఆలేరులోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి జాతీయ కార్యదర్శిగా నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కూడా పార్టీ సేవలు అందించిన వ్యక్తి అని గుర్తు చేశారు.సుధాకర్ రెడ్డి విద్యార్థుల నుండి అనేక భాషలను అర్థం చేసుకునే వక్తగా కూడా ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,పార్టీ నాయకులు ఆయిల్ సత్తయ్య,పొన్నబోయిన రవి,బొడ్డు




ఆంజనేయులు,పోతు ప్రవీణ్,తేడు ఆంజనేయులు,చౌడబోయిన పరశు రాములు,నమిలస్వామి, పేరాగ్రాములు,రాజు,జానమ్మ,నీలమ్మ,సరళ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర

మునుగోడు ఆగష్టు 23 (నిజం న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం "పనుల జాతర" లో భాగంగా ఈరోజు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగినది. ఈరోజు కొంపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభ మరియు పనుల జాతరలో భాగంగా పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ రవీందర్ రావు విచ్చేసి, గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, భూగర్భ జలాలు పెంపొందించడానికి ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి మన గ్రామంలోని ఇంకే పని చేసినట్లయితే భూగర్భ



జలాలు పెరగటానికి అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. గ్రామంలో జరిగే పనులను( గ్రామ పంచాయతీ వద్ద వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జెడ్పిహెచ్ఎస్ మరియు ప్రైమరీ స్కూల్స్ లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్) ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ కే. వెంకయ్య, ఏపీడి శ్రీ నవీన్, ఎంపీడీవో యుగంధర్, ఎంపిఓ అథర్ పర్వేజ్, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఇంచార్జ్ ఏపీవో నాగరాజు, ఈసీ మల్లేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది...

# వీధి వ్యాపారం చేసే వ్యాపారులకు సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంకు రుణాలు ఇప్పిస్తాం

**- చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి**

చౌటుప్పల్,ఆగస్టు23 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలలో మున్సిపల్ కమీషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి,మున్సిపల్ సిబ్బంది కలిసి వీధి వ్యాపారులు వ్యాపారం చేసే ప్రాంతాలను రెడ్,గ్రీన్,ఆరెంజ్ జోన్లుగా విభజించారు.గతంలో వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,వ్యక్తిగతంగా 10వేలు,20వేలు,50వేల ఋణాలు ఇప్పించామని,ప్రస్తుతం వీధి వ్యాపారులను సంఘాలు చేయించి బ్యాంకు నుండి ఋణాలు ఇప్పిస్తామని చెప్పారు.రెడ్ జోన్ లో వ్యాపారం చేసే వారికి గ్రీన్ జోన్ లోస్థలం కేటాయిస్తామని,రెడ్ జోన్ లో వ్యాపారం చేయకూడదని తెలిపారు.రెడ్ జోన్ లో వ్యాపారం చేస్తే వ్యాపారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య,శానిటేషన్ ఎస్ఐ హనుమాన్ ప్రసాద్,టీఎంసీ కవిత,ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ రేణు కుమార్,పట్టణ ప్లానింగ్ సెక్షన్ దనంత్,అర్పిలు,తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో సమస్యలు పరిష్కరించాలని తాహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ

రాజపేట,ఆగష్టు 23(నిజంచెపుతాం) రాజపేట మండలంలో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులను గోదావరి జలాలతో నింపాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డితో కలసి శనివారం రాజపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి పార్టీ శ్రేణులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్ నియమించి,అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని,మదర్ డైరీలో పాలు పోస్తున్న పాడి రైతులకు వెంటనే పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యేకు అనేకసార్లు పలు సమస్యల మీద వినతి పత్రాలు అందజేసిన స్పందించలేదని, మండలానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించకుంటే ఎమ్మెల్యేలు ముట్టడిస్తామని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అందజేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి,దాచేపల్లి రాజు,మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి ఎర్రగోకుల వినోద్,దాచేపల్లి శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,రామచంద్రం, శంకర్, శ్రీశైలం,చాపురం శ్రీశైలం, నర్సిములు,మార్క శివ,రమేష్, కాకల్లా నవీన్, బీరయ్య, కోయ మధు, కృష్ణ,గవ్వల సిద్దేశ్వర్ వేణు,విజయ్,భీమనపల్లి రమేష్, కటికం నగేష్, బూరెల్ల శ్రీనివాస్, ఐరేణి శ్రీధర్,బూర్గు వెంకట్,పోచంగల్ల బాబు, మెండు మాణికుమార్ రెడ్డి,పిట్టల పోచయ్య,యలమ్లా రాంరెడ్డి బండి సిద్దులు,సిల్వేరు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ టి ఎస్ ఆహ్వానం మేరకు సింగపూర్ వెళ్ళనున్న సిరిసిల్ల ఎమ్మెల్యే

చందుర్తి ఆగష్టు 23(నిజం న్యూస్): తెలుగు సమాజం సింగపూర్ ఆధ్వర్యంలో 31-8-2025 ఆదివారము సింగపూర్ లో జరిగే 50 వ వార్షికోత్సవ మహోత్సవ ఆహ్వానానికి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఐటీ మినిస్టర్, సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సింగపూర్ రానున్నారని తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మ రెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా ఆహ్వానం మేరకు కేటీఆర్ వస్తున్నారని వారితో పాటుగా, వివిధ ఆర్టిస్టులు జబర్దస్త్ ఫోక్ సింగర్, సినిమా కథానాయకులు, తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారని తెలిపారు. 50వ వార్షికోత్సవం విజయవంతం చేయాలని సింగపూరులో ఉంటున్న ప్రవాస భారతీయులకు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు




శ్రీనివాస్ రెడ్డి,నగేష్ జ్యోతీశ్వర్ రెడ్డి,బోయిని సమ్మయ్య,అనిల్ కాశి, బైరి రవి, జిత్తు మహేష్, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి,విజయ్,చెట్ల విక్రం, తదితరులు పాల్గొన్నారు.

# వయ్యారిభామ నిర్మూలనపై అవగాహన

చందుర్తి ఆగష్టు 23(నిజం న్యూస్): చందుర్తి మండలంలోని మూడపెల్లి గ్రామ రైతులకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వయ్యారిభామ కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాల సమావేశం ఏర్పాటు చేసారు, మహిళా వ్యవసాయ కళాశాల కరీంనగర్ రావెప్ విద్యార్థినులు రైతులకు వయ్యారిభామ కలుపు మొక్క నివారణపై, వయ్యారిభామ వలన మానవులకు, జంతువులకు, కలిగే ఆరోగ్య సమస్యల గురించి మరియు పంటలకు కలిగే నష్టాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిఖిత , భాగ్యశ్రీ , పూజశ్రీ , దీపిక , అనిత ,అంజలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుంచి గౌరవ ప్రశంసా పత్రం అందుకున్న మేడికాల అంజయ్య




Ministry of Culture
Government of India
Har Ghar Tiranga
Certificate
of Honour
Proudly presented to
Medikala Anjaiah
For valuable contribution as a Volunteer in the Har Ghar Tiranga campaign, 2025
An initiative by the Ministry of Culture
We acknowledge your efforts!
Volunteer

**- దేశభక్తిని చాటేలా జోగాపూర్ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా**
**- విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించేందుకు సిసిఆర్టి శిక్షకులు, హర్ ఘర్ తిరంగా వాలీంటియర్ మేడికాల అంజయ్య కృషి ...**

చందుర్తి ఆగష్టు 23(నిజం న్యూస్):స్వాతంత్ర్యయం వచ్చి 75 ఏళు పూర్తవుతున్న సందర్భంగా "ఆజాదీ కా మహోత్సవ్ 2022"లో భాగంగా కేంద్రం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో మరోసారి పాల్గొనే అవకాశం కల్పించినందున జోగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ,సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా వాలింటిర్ గా వ్యవహరిస్తు జాతీయ పతాక ఆవిష్కరణ విధానం, నియమాలను విద్యార్థులకు అవగాహాన కల్పిస్తు దాదాపు 60 మంది విద్యార్థుల జాతీయ పతాక సెల్ఫిలను అప్ లోడ్ చేయించగా, 60 మంది విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. వాలింటిర్ గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు అంజయ్య కు మినిస్ట్రి ఆఫ్ కల్చర్ మరొక గౌరవ ప్రశంసా పత్రం అందించి గౌరవించింది. విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంపోందించేలా కృషి చేస్తే , భావితరాల వారు దేశం కోసం పనిచేస్తారని, విద్యార్థులు చక్కటి క్రమశిక్షణను పాటిస్తారని అంజయ్య అన్నారు.

# టంగుటూరు జడ్పీ హై స్కూల్ లో హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన

ఆలేరు, ఆగష్టు 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫోక్సో చట్టం మరియు మానవ అక్రమ రవాణా పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలు,వాటికి విధించే శిక్షలు,అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండాలి,వాటి నుండి ఎలా దూరంగా ఉండాలో విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ కె. రమాదేవి,ఉపాధ్యాయులు రవికుమార్,శ్రీనివాస్,కుమారస్వామి,వెంకటేష్,ఖాజా అలీ,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# టెక్స్టైల్ పార్కులో కార్మికులకు శ్రమకు తగిన వేతనం అందించాలి

**- వంటా, వార్పు కార్యక్రమం చేపట్టిన కార్మికులు:**
**- యజమానులు, కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసిన అధికారులు:**
**- కూలి పెంచేందుకు గడువు కోరిన యజమానులు, అంగీకరించని కార్మికులు,**

తంగళ్లపల్లి, ఆగష్టు 23, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ, ప్రైవేటు వస్త్రాలకు సంబంధించి కార్మికులకు శ్రమకు తగిన విధంగా యజమానులు కూలి పెంచాలని కార్మికులు చేపట్టిన సమ్మె ఈ రోజుకు 5వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా టెక్స్టైల్ పార్కు గేటు ముందు కార్మికులు వంటా - వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఏడి కార్మికుల కూలి పెంపు విషయం పై యజమానుల సంఘం, కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కూలి చరిత్రలో యజమానుల సంఘం నాయకులు కూలి పెంచేందుకు గడువు



కావాలని సమ్మెను విరమించి కార్మికులు విధులలో చేరాలని తెలిపారు. దీనికి కార్మికులు ఒప్పుకోలేదు కూలి పెంచిన తర్వాతనే సమ్మె విరమిస్తామని కార్మికులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్ , జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, టెక్స్టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ టెక్స్టైల్ కార్మికులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

**- ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి**
**- రూరల్ సీఐ మొగిలి ఎస్సై ఉపేంద్ర చారి**

తంగల్లపల్లి, ఆగస్టు23, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ మొగిలి అన్నారు. శనివారం మండలంలోని ఇంపీరియల్ గార్డెన్ లో గణేష్ మండప నిర్వాహకులకు గణేష్ నవరాత్రి ఉత్సవాల గురించి విధి నిర్వహణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చు కోవాలని, మండపంలో డిజే సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వినాయకుని నిమజ్జన శోభాయాత్ర రోజున శాంతి యుత వాతావరణంలో నిమర్జనం చేసుకోవాలని, నిమజ్జనం రోజున ఉదయం నుండే గణేష్ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పోలీస్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల









ప్రజలు మండప నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్ర చారి, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాత పెన్షన్ పునర్దించాలి

**- టిజిటిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర్ భీక్కు నాయక్ డిమాండ్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగష్టు 23, (నిజం చెపుతాం)తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన జీవో నెంబర్ 28కు వ్యతిరేకంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట పాఠశాలలో బ్లాక్ ఢే నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘాన్ని కూడా సంప్రదించకుండానే తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల నూతన పెన్షన్ విధానంలోని కొనసాగుతారని 2014 ఆగష్టు 23న జీవో ఎంఎస్ నెంబర్ 28 ఇచ్చి కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునర్ధరణ చర్యలు చేపట్టవలసిందిగా ప్రజా ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర బిక్కు నాయక్, జడ్పిహెచ్ఎస్



ఎల్లారెడ్డిపేట ఇన్చార్జి హెచ్ఎం జి స్వామి, గారు శైలజ, వేణుగోపాలరావు, శ్రీకాంత్, మధుసూదన్, ఇబ్రహీం, ఎన్ రాజు, అంజన్ రెడ్డి, శ్రీ శైలావతి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎస్ రమాదేవి, మానసవీణ, అనిల్ కుమార్, రాజా రవికుమార్, మధు, గౌతమి, తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి




రామగుండం ఆగష్టు 23,( నిజం న్యూస్) మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలిరామగుండం పోలీస్ కమీషనరేట్ లో..గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా..శనివారం రోజున,రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి,మిలాద్-ఉన్-నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్., నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా..సిపి మాట్లాడుతూ....ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో.. శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో -2316,పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని,నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా,పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు.గణేష్ నిమజ్జనంతో పాటు,మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో.. మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్.,పెద్దపల్లి డిసిపి కరుణాకర్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్,మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్,ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్,ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు,పీస్ కమిటీ సభ్యులు,అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

**- జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్**

రామగుండం ఆగస్టు 23,(నిజం న్యూస్)టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన,జిల్లా పరిశ్రమల అధికారి.ఆగస్టు 26న,విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో..ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా..రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు.టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ,ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని,తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (రూ.14%–%16 లక్షలు వార్షిక ప్యాకేజ్),జర్మనీ లో ఎలక్ట్రిషియన్ (రూ. 32.76%–%34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్:(రూ. 19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్),ఫిజీ %–%ఎల్ ఫిట్టర్/ఎలక్ట్రిషియన్/సర్వీస్ టెక్నీషియన్ ( రూ.6%–%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్%–%హౌస్‌కీపింగ్/వెయిటర్/ఎలక్ట్రిషియన్/మేసన్ (రూ.12 లక్షలు వార్షిక ప్యాకేజ్),ఇతర అవకాశాలు పోర్చుగల్,యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా..విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్,జిల్లా పరిశ్రమల కేంద్రం,గది నం.231ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆగస్టు 24 వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయండి





రామగుండం ఆగస్టు 23,( నిజం న్యూస్) ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకుల పిలుపు. ఆదివాసి హక్కులపై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్ల విడుదలచేసిన ప్రజా సంఘాల నాయకులు.మావోయిస్టుల ఏరివేత పేరుతో..కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న,సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్,పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్, రత్నకుమార్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం రామగుండం కార్పొరేషన్ న్యూ పోరాటపల్లి గ్రామంలో.. ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం జనార్ధన్ అధ్యక్షతన ఆపరేషన్ కాగార్ కు నిరసనగా ముద్రించిన ఆగస్టు 24న,వరంగల్ సభ పోస్ట ర్లను,విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధం గా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు అమా నుష మన్నారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గద్దం లక్ష్మణ్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్,ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.మేధావులు, బుద్ధి జీవులు,సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో..ఆత్రం చంద్రయ్య,ఆత్రం భూమయ్య,రమేష్, హరీష్ ,నరసయ్య, చిట్టెం చీకటయ్య, పెద్దులు,భీమన్న, స్వామి,కుమార స్వామి,అనసూర్య,ఆత్రం నాగేష్,శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ం

# తిలక్ నగర్ చౌరస్తా లో..ట్రాఫిక్ రూల్స్,సైబర్ నేరాలపై అవగాహన..



రామగుండం ఆగస్టు 23, (నిజం న్యూస్) అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాలి..ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం: గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి.రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో.. డీసీపీ,ఏసీపీ ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో..తిలక్ నగర్ ప్రధాన చౌరస్తా లో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు,ముఖ్యంగా.. హెల్మెట్లు,సీట్ బెల్టులు ధరించాలి మరియు ఇతర భద్రతా నిబంధనలు,ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ పై వాహనదారులకు సీఐ అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి.తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి.ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్ చేయడం,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం,మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది.కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు.వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.శబ్ద కాలుష్యాన్ని సృష్టించే,ప్రజలకు ఇబ్బంది కలిగించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను వెంటనే గుర్తించి ఆ సైలెన్సర్లను తొలగించడం జరుగుతుంది కేసులు అన్ నమోదు చేస్తాం అన్నారు.హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు,రిజిస్ట్రేషన్ పేపర్స్,ఇన్సూరెన్సు, వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పకుండ ఉండాలి.ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి.రాత్రిపూట అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన,ఎవరైనా గంజాయి సేవించిన నిలువచేసిన,రవాణా చేసిన ఏదైనా సమాచారం ఉంటే పోలీసువారికి అందించాలన్నారు.సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా..సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని,సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో.. రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నాం అని సీఐ అన్నారు.ఈ తనిఖీ లలో ఎస్ఐ రమేష్,భూమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పక్షాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను అస్థిర పరచడమే 130 సవరణ బిల్లు





**- విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య.**

తొర్రూరు టౌన్ ఆగస్టు 23 (నిజం చెప్పుతాం)ప్రజా ప్రయోజనాల సంక్షేమం-సుపరిపాలన పేరుతో ప్రవేశపెట్టిన రాజ్యాంగ బిల్లు-2025 (130 వ సవరణ బిల్లు) ను ప్రతి పక్షాల నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ను తీసుకు వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. తొర్రూరు పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 2 రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు రెండవ రోజు హాజరైన నాగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.భారత దేశ ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీసేందుకు ఉద్దేశించిన నిరంకుశ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిందే తప్ప,అవినీతి ని అంతమొందించడానికి కాదని ఘాటుగా విమర్శించారు.ప్రతిపక్షా నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్న ఈ ప్రతీకార రాజకీయ శకంలో ఈ బిల్లు కచ్చితంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి, ప్రజాస్వామ్య ప్రమాణాలు పడిపోవడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.పెట్టుబడి దారుల అండతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కర్రె గుట్టలో విలువైన ఖనిజాలను కార్పోరేట్ సంస్థ లకు దాచిపెట్టడానికే ఆదివాసులకు అండగా ఉండి పోరాడుతున్న మావోయిస్టు లను లక్ష్యం గా చేసుకుని బూటకపు ఎన్ కౌంటర్ లతో వందలాదిమంది ని చంపారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి పక్ష పార్టీ లపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోని దేశ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రెండవ రోజు శిక్షణ తరగతులలో ముగింపు సందర్భంగా జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో సర్వే చేసి పోరాటాలు చేయాలని, శాఖలలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి, నాటి పోరాటంలో కమ్యూనిస్టు లు చేసిన పోరాటాలను వివరించాలని చెప్పారు. ముందుగా సిపిఐ పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి మృతి పట్ల శిక్షణ తరగతులలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,ఆకుల రాజు, జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, ధరావత్ యాకయ్య, గుద్దేటి సాయి మల్లు, దొనకా దర్గయ్య, ఉమ్మగాని యాకయ్య, జితేందర్ రెడ్డి, గజ్జి రామ్మూర్తి, ఎండి నజీర్, అఫ్జల్ బీ, దొమ్మటి సోమయ్య, శైలజ, శంకర్, తిమిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం వెంటనే చర్యలు తీసుకోవాలి

**- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 23(నిజం న్యూస్).నర్సంపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి పారిశుద్ధ్య పనులు సరిగా సాగకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.ఈ సమస్యలపై భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ గారికి వినతిపత్రం అందజేశారు.మిషన్ భగీరథ పనుల కారణంగా పలు వార్డులలో ఉన్న డ్రైనేజీ కూల్చివేయబడి కొత్తగా నిర్మించినా,చిన్నపాటి వర్షానికే నీరు రోడ్డుపైకి వచ్చి చెత్తతో పాటు ప్రజలకు,బాటసారులకు ఇబ్బందులు కలిగిస్తోంది.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులు అత్యవసరమని సూచించారు.

ప్రధాన సమస్యలు ఉన్న ప్రాంతాలు:
1.చింతల నరేందర్ ఇల్లు(21వ వార్డు)
2.గాంధీ విగ్రహం పక్కన(21వ వార్డు)
3.సర్వాపురం సతీష్ కిరాణం(4వ వార్డు)
4.అంబేద్కర్ సెంటర్%–%అరవింద థియేటర్ రోడ్డు(14వ వార్డు)
5.ఎస్ బ్యాంకు పక్కన గల్లీ(15వ వార్డు)
6.అమరావతి గల్లీ మూల(22వ వార్డు)
7.యూనియన్ బ్యాంకు వద్ద(19వ వార్డు)




8.పోలీస్ స్టేషన్ గల్లీ(21వ వార్డు)
9.కోలా మహేందర్ ఇల్లు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర(23వ వార్డు)
10.పాకాల రోడ్డు లీల హాస్పిటల్%–%సమ్మరావు బిల్డింగ్(15వ వార్డు)
11.గోల్డ్ స్మిత్ గల్లీ%–%బూస సంపత్ ఇల్లు(13వ వార్డు)

బీజేపీ డిమాండ్:
మురికి కాలువలు తరచుగా శుభ్రపరచాలి
దోమల బెడద తగ్గించడానికి పిచికారీ చేయాలి.బ్లీచింగ్ పౌడర్ వాడాలి.
రాబోయే గణపతి నవరాత్రి ఉత్సవాలకు ముందు పట్టణం శుభ్రంగా ఉంచాలి

ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,సీనియర్ నాయకులు బాల్నే జగన్,మల్యాల సాంబమూర్తి,పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు,ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు,యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్,యువమోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్,ముత్యాల శ్రీనివాస్ మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి



**- ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలి,**
**- ప్రభుత్వ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, ఆగస్టు,23 (నిజం న్యూస్)కలెక్టర్ శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజ్ అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాబాద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు, జిల్లా కలెక్టర్,సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు, మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు,మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు




తొర్రూరు టౌన్ ఆగస్టు 23(నిజం చెప్పుతాం) సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటుఅని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం ముందు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి , సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడం తో పాటు, చట్ట సభలలో పోరాడినారని, వారు అన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, రైతు సంక్షోభం, కార్మికుల హక్కులు, వ్యక్తుల ఆర్థిక, సామాజిక హక్కుల రక్షణకు ఆయన జీవితం మొత్తం పోరాటం సాగించారని వారు అన్నారు. ముఖ్యంగా, 21 ఏళ్లకు ఓటు హక్కు ఉండేది దేశంలో రెండు దశాబ్దాల పాటు ఆయన 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించే విషయం తో పాటు,నిరుద్యోగ సమస్య నిర్మూలించి అర్హులు అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని, చేసిన ఉద్యమంలో కీలకంగా నిలిచి, యువజన, విద్యార్థుల రాజకీయ హక్కులకు గట్టిగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, రైతు సంఘం నాయకులు కోటగిరి యకాంతం ,గ్రామ శాఖ కార్యదర్శిలు మందపురి శ్యామ్, అజ్మీర వీరన్న, యువజన నాయకులు క్రాంతి కుమార్, కుమారస్వామి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంజేడు ముసలమ్మ దేవస్థానంలో శానిటరీ సెంటర్ భూమి పూజ




కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 23(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని శ్రీ ముసలమ్మ దేవస్థాన ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం శానిటరీ సెంటర్ నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ఈజీఎస్ అధికారులు, కాంట్రాక్టర్, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సఖి/ వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**- బాలికలు గృహ హింస,లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన కలిగి ఉండాలి: సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ జి.శోభారాణి**

**- మహిళలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత:హెచ్ఎం జయ**

నర్సంపేటనియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 23(నిజం న్యూ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి "సఖి వన్ స్టాప్ సెంటర్" ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గృహహింస, లైంగిక వేధింపులు, మహిళలు పిల్లల అక్రమ రవాణా అత్యాచారాలు, యాసిడ్ దాడులు , జీవన నైపుణ్యాలు వంటి అంశాలపై హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళల రక్షణ, హక్కులు, చట్టపరమైన సదుపాయాలు మరియు ప్రభుత్వంచే అందజేయబడుతున్న సేవల గురించి ప్రజలకు సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ జి.శోభారాణి వివరించారుసఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా గృహ హింస, లైంగిక వేధింపులు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మానసిక వేధింపులు వంటి సమస్యలకు ఒకే కేంద్రంలో చట్టపరమైన, వైద్య, కౌన్సెలింగ్ మరియు పోలీసు సహాయం అందుతుందని శోభారాణి తెలియజేశారు "మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎప్పుడూ వెనుకాడక సఖి సెంటర్‌ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 181 హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు" అని శోభారాణి తెలిపారు.హెచ్ఎం జయ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమని, తల్లిదండ్రులు తేడా చూపవద్దని కోరారు. బాలికలు తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై ఉపాధ్యాయులతో చర్చించాలని, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, బాలికల మహిళల రక్షణ కోసం ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు బాధిత మహిళలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జయ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ ఎం. తిరుమల, ఉపాధ్యాయులు సునీత శశిధర్ సంతోష్ కుమార్,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి ,జి.సుందర్, కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల బడ్జెట్ నిధుల దుర్వినియోగం పై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం

**- వినతి పత్రం అందజేస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు, కొరిపెల్లి ప్రశాంత్, డ్యాగల శ్రీనివాస్, భూక్య సురేష్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 23: భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై ఆర్ డి ఓ స్థాయి అధికారితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల్లో జరుగుతున్న అవకతవకలపై 2018వ సంవత్సరం నుండి 2025 వరకు గల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన మహాదేవపూర్ మండల వనరుల కేంద్రానికి చెందిన నిధులు ఎన్ని విడుదల అయిన వాటి గురించి వాటి వివరాలు పూర్తిస్థాయిలో ఖర్చు అయినాయా ఖర్చు చేసినట్లైతే వాటికి సంబంధించిన భౌతిక ఆధార ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అదేవిధంగా డిజిటలేషన్ లో భాగంగా వచ్చినటువంటి సాంకేతిక టివి, ఆధార్ కిట్లు, ప్రింటర్లు, ఎన్ని వచ్చాయి ఎన్ని వాడకలో ఉన్న, లేని వాటి వివరాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ వివరాలు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు సంబంధించిన 2018 నుండి 25 వరకు వచ్చినటువంటి బడ్జెట్ కి సంబంధించిన వివరాల కాపీ మరియు కార్మికుల ఖాతాల్లో పిఎఫ్ ఎంస్ నుండి జమచేసిన పిపిఏ కాపీలు వాటి వివరాలు తెలియాలని అన్నారు. మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న, పనిచేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సిసిహెచ్ యొక్క జాబితా, వారి ఖాతాలతో సహా అలాగే ప్రభుత్వం చెల్లిస్తున్న భృతి వివరాల నకలు కాఫీలు మండల వనరుల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది యొక్క విద్యార్హతలు మరియు హోదాతో కూడిన వివరాలు మరియు ఖాళీల వివరాలు అలాగే వారి యొక్క విధి నిర్వహణకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అంతే కాకుండా వృత్త్యంతర శిక్షణలో భాగంగా 01-05-2025 నుండి 30-05-2025 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి వచ్చిన నిధులు మరియు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నకలు ప్రతులు ఇవ్వగలరు. ఈ విద్యా సంవత్సర ప్రారంభంలో మహాదేవపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధులు దారి మళ్లించిన విషయాలపై వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు సంబంధించి పై ఉన్నతాధికారులు స్పందించి ఆదేశించారా? ఒకవేళ విచారణకు ఆదేశించినట్లైతే విచారణ అధికారిగా ఎవరిని నియమించారు. ఒకవేళ విచారణ జరిగితే అట్టి విచారణలో వెలువడిన అంశాలకు సంబంధించిన నకలు ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. పైన తెలిపిన వివరాలు ఆర్ టి ఐ యాక్ట్ 2005, 6(1)ప్రకారం సదరు నకలు కాఫీలు ఇవ్వగలరని ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు జిల్లా విధ్యాశాఖ అదికారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ బానోతు నరేష్, జిల్లా సలహాదారులు గంట రాజయ్య, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మేరుగు శంకర్ భూపాలపల్లి మండల చైర్మన్ కొర్రి శ్రీనివాస్,భూపాలపల్లి టౌన్ చైర్మన్ నాంపల్లి కుమార్, మహాదేవపూర్ మండల చైర్మన్ సంకె మధూకర్, మండల అడ్వైజర్ కారెంగుల బాబురావు, మండల కౌన్సిల్ మెంబర్ గడ్డం రాజు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ





జడ్చర్ల ఆగస్టు 23, (నిజం చెపుతాం) హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్ సంస్థ యొక్క పోస్టర్ ను జడ్చర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్ ఆవిష్కరించారు ఎస్సై మాట్లాడుతూ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ యొక్క పారదర్శకత , నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని అభినందించడం జరిగింది.. హెల్పింగ్ హార్ట్స్ సేవా కార్యక్రమాలు ఆర్ఫన్ , సెమీ ఆర్ఫన్ విద్యార్థులకు స్టడీ కిట్స్ అందజేత గో గ్రీన్ గంగాపూర్ లో భాగంగా హెల్పింగ్ హార్ట్స్ సభ్యుల అందరి చేత 150 మొక్కలు నాటడం జరిగింది.ఆక్సిడెంట్ అయి కోమాలో ఉన్న విద్యార్థికి.ఆర్థిక సహాయంఅకాల వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రయులు అయిన వ్యక్తికి తక్షణ ఆర్థిక సహాయం ప్రథమ చికిత్స అవగాహన కార్యక్రమంపదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ప్యాడ్స్ పెన్స్ అందజేత.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సభ్యులు పాల్గొనడం.జరిగింది..

## ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్షలు చేయించాలి



మహబూబాబాద్, ఆగస్ట్.23, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్) ప్రతి గర్భిణీ స్త్రీ తన గర్భస్థ శిశువుకు హెచ్ఐవి మరియు సిఫిలిస్ సోకకుండా ఉండాలంటే గర్భము దాల్చగానే ఒకసారి, మరియు 7 నుంచి 8 నెలల గర్భ కాలములో మరొకసారి తప్పకుండా హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు మీ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా అంగన్వాడీ టీచర్లకు స్థానిక లయన్స్ క్లబ్ భవనం లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీలను అంగన్వాడీ కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేసి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడం, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ప్రసవ సమయంలో గాని, పాలు పట్టే సమయం లో హెచ్.ఐ.వి రాకుండా నిరోధించుటకు గర్భిణీ గా వున్నప్పటి నుండి ఆంటీ రెట్రో వైరల్ మందులు వాడటం వలన పుట్ట బోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా కాపాడవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారిచే జారీచేయబడిన శుభవార్త కరపత్రం విడుదల చేశారు. ప్రోగ్రాం అధికారి లెప్రసి, ఎయిడ్స్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్య పరీక్షలకు, అవసరమైన చికిత్సకు ప్రోత్సహించాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ టీచర్లు సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, రాబోయే తరాలను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించగలరని తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపిహెచ్ఈ ఓ లోక్య, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ఎస్కే మేనేజర్ రమేశ్, ఐసిటిసి కౌన్సిలర్ రమేశ్, అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.2

## కలుషిత నీటిని తాగి, అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించిన జయశంకర్ ఫౌండేషన్.





జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 23: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో శుక్రవారం రోజున ఉపాధ్యాయుల మధ్య గొడవల వల్ల అందులోని ఒక ఉపాధ్యాయుడు నీటిలో మోనో పురుగుల (క్రిమి సంహారక) మందు కలపడంతో ఆ విషయం తెలియక ఆ విషపు నీరును త్రాగిన 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే దీనికి కారకులైన వారిని విధుల నుంచి తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ శీలం అనిల్, ఇంచార్జ్ చింత కింది రాజు, బల్ల శ్రావణ్, చందు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మార్వాడీ గో బ్యాక్ పై జడ్చర్లలో ఆల్ మర్చంట్ కీలక నిర్ణయం



జడ్చర్ల ఆగస్టు 23, (నిజం చెపుతాం) మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఆల్ మర్చంట్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల చర్చనీయాంశంగా మారిన "మార్వాడి గో బ్యాక్" నినాదంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొట్ర మధు మాట్లాడుతూ…మార్వాడి గో బ్యాక్ ఉద్యమం సమంజసం కాదు అని స్పష్టం చేశారు. మార్వాడీలు ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేస్తూ స్థానికులతో కలిసి ఎదుగుతున్నారని గుర్తు చేశారు. మా పిల్లలు కూడా ప్రపంచవ్యాప్తంగా బతుకుతున్నారు. వారిపై ఎవ్వరూ 'గో బ్యాక్' అంటారా? అని ప్రశ్నించారు. వ్యాపారంలో లాభనష్టాలు సహజమే. స్థానిక వ్యాపారులు…మార్వాడీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉందని తెలిపారు. సమావేశంలో మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఏ వర్గాన్నీ తరిమేయడం సమంజసం కాదని, వ్యాపారం అందరికీ ఓపెన్ ఫీల్డ్ అని అభిప్రాయపడ్డారు.ప్రధాన అంశాలు:లిజడ్చర్లలో ఆల్ మర్చంట్ కీలక సమావేశంమార్వాడి గో బ్యాక్ ఉద్యమానికి వ్యతిరేకంగా తీర్మానంలిమా పిల్లలు కూడా ప్రపంచవ్యాప్తంగా జీవిస్తున్నారు, మార్వాడీలు కూడా ఇక్కడే భాగస్వాములే అని వ్యాఖ్యలివ్యాపారం సహజ పోటీగా ఉండాలని ఆల్ మర్చంట్ స్పష్టం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చిత్తనూరి పరమేశ్వర్ లవ కుమార్ ఆగిరు రాఘవేందర్ వీరేష్ వెంకటేష్ కాజా ముజ్బుద్దిన్ వీరేష్ బాలరాజు నరేష్ బాబా గోపాల్ శర్మ భగవాన్ గంగులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్.**



బయ్యారం:ఆగస్టు.23.(నిజం చెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు ఇబ్బందుల్లో పడ్డారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్ విమర్శించారు.శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని,రైతు భరోసా,రుణమాఫీ హామీలతో పాటు,ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని ఆరోపించారు.వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగాఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని,ఇప్పటి వరకు కేంద్రం నుండి ఎంత యూరియా దిగుమతి చేశారో,బహిరంగ పర్చాలని డిమాండ్ చేశారు.మార్కెట్లో కేవలం రూ.266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ.425కి రేటు పెరిగిందని,ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని అన్నారు.ప్రజలను మోసం చేస్తూ బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కీ లేదని విమర్శించారు.నానో యూరియా తయారీ కంపెనీలు ఇచ్చే కమిషన్ లకు ప్రభుత్వం లొంగిపోయి,నానో లిక్విడ్ యూరియాను ప్రమోట్ చేస్తూ గుళికల యూరియాను నిర్లక్ష్యం చేశారన్నారు.నానో అమ్మకాలు పెంచడం కోసం వ్యవసాయ అధికారులతో రైతులకు పలు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన చేశారని,నానో యూరియా అనుకున్న స్థాయిలో అమ్మకాలు జరగకపోవడంతో ప్రభుత్వం డిఫెన్స్ పడింది.నానో యూరియా సేల్స్ నమ్ముకొని,గుళికల యూరియా ఇండెంట్ కేంద్రానికి పెట్టకుండా ఆలస్యం చేసి,యూరియా కొరతకు కేంద్రమే కారణం అంటూ చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.దీనిపై ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీపై అవాక్కులు,చేవాక్కులు పేలుతున్నారని విమర్శించారు.అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి,కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు.6 గ్యారెంటీలో పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు లబ్దిదారులకు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడికి పోయిందని, ఆసరా పెన్షన్ లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పి ఏమైందని ప్రశ్నించారు. వికాసం పథకం పేరుతో, కాంగ్రెస్. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో స్వయంగా ఉపాధి కల్పించుకుందామని ఆశించిన యువత ఒక్కసారిగా నిరాశ నిస్పృహలో ఉన్నారని అన్నారు.రాబోయే రోజుల్లో రైతులు,యువత తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# రోడ్డు పక్కనే కారు ఆపి టీ తాగి , ప్రజలను పలకరించిన మాజీ మంత్రి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 23 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఓ టీ స్టాల్ లో మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు సత్యవతి రాథోడ్ మరిపెడ నుండి కురవి వెళుతూ రోడ్డు పక్కన టీ స్టాల్ లో టీ తాగారు . కొద్దిసేపు అక్కడే వెయిట్ చేసి మీడియా మిత్రుడు విష్ణు,పార్టీ నేతలతో కాసేపు ముచ్చటించారు సత్యవతి రాథోడ్ కనిపించడంతో అటువైపు వెళ్లే ప్రజలు వారిని చూసేందుకు వచ్చిన వారిని చిరునవ్వుతో పలకరిస్తూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్న సత్యవతి రాథోడ్



# పండగ వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలి

**- డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా శాంతి మరియు సంక్షేమ కమిటీ**

మహబూబాబాద్,క్రైమ్ రిపోర్టర్, ఆగస్టు, 23 (నిజం న్యూస్)మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి,గణేష్ చతుర్థి మరియు మిలాద్–ఉన్–నబి సమీపిస్తున్న తరుణంలో, జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో శనివారం జిల్లా శాంతి మరియు సంక్షేమ కమిటీ (పీస్ కమిటీ) సభ్యులతో సమావేశమై రానున్న పండగ రోజుల్లో శాంతియుత వేడుకలను నిర్వహించుకోవడానికి తీసుకునే చర్యలపై చర్చించారు. రాబోయే పండుగల సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని మరియు మత సామరస్యాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆయన పీస్ కమిటీ సభ్యులను కోరారు. పోలీసు–సమాజ సంబంధాలను నిర్మించడానికి, ఉద్రిక్తతలను తగ్గించడంలో మరియు సంఘర్షణలను నివారించడంలో కమిటీ గతంలో చేసిన సహకారాన్ని గుర్తుచేశారు, సమాజ మద్దతుతో మాత్రమే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమని నొక్కి చెప్పారు. "శాంతి మరియు పరస్పర గౌరవం కోసం జిల్లా ఖ్యాతిని కాపాడటానికి మీ సేవలు చాలా ముఖ్యమైనవి" అని ఆయన




అన్నారు. కమిటీ ప్రతినిధులు పోలీసులకు తమ సంపూర్ణ మద్దతును తెలియచేశారు మరియు సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో సహాయం చేస్తామని ఐక్యతభావం కలిగిఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఎస్ఐలు కే. శివ, టి. అశోక్, ఎండీ. అలీం హుస్సేన్, యూ. సూరయ్య, బీ. మౌనిక, లు పాల్గొన్నారు మరియు 30 మంది పీస్ కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



జడ్చర్ల ఆగస్టు 23, (నిజం చెపుతాం) మూడో వార్డు రాజీవ్ నగర్ కాలనీ కి చెందిన హిట్లర్ జన్మదిన సందర్భంగా అనురాగిణి ఆశ్రమం విజయభారతి సేవా ట్రస్ట్ లో అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది అనురాగిణి ఆశ్రమం తరపునుంచి హిట్లర్ కు వాళ్ళ తల్లిదండ్రులు వారు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశ్రమం తరపు నుంచి ధన్యవాదాలు తెలిపారు అనాధ ఆశ్రమం అంటే అనాథ పిల్లలకు రక్షణ కల్పించడం మరియు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, మరియు అనేక సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది, ఇందులో అన్నదాన కార్యక్రమం కూడా జరుగుతుంది పుట్టినరోజు సందర్భంగా పెళ్లిరోజు సందర్భంగా అనాధ పిల్లలకు భోజనాలు ఎంతోమంది వచ్చి ఏర్పాటు చేస్తారు ఈ కార్యక్రమంలో అతని మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

**ం- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**

తొర్రూరు ఆగస్టు 23(నిజం చెప్పుతాం)రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు మొత్తం పది స్టాల్స్ లో పది రకాల ఫుడ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు ఈ యొక్క స్టాల్స్ ని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు ఈ సందర్భంగా సుమారు 7500 రూపాయలు విక్రయాలు జరిగాయని అన్నారు. సుమారు 250



మంది మహిళా సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారిలో మేనేజర్ కట్టస్వామి. వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల లో మెగా రక్తదాన శిబిరం

కాకినాడ, ఆగస్టు 23 (నిజం ప్రతినిధి): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల చే మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల అకెడమిక్ డైరెక్టర్ డా.బి.ఇ.వి.ఎల్.ఎన్.నాయుడు తెలిపారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా డా.శిరంగు దొరబాబు డా అద్దాల సత్యనారాయణ విచ్చేసి,మా విద్యార్థుల కు రక్తదానం పైన అవగాహన కల్పించారని అన్నారు, అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్యులు డా.అనిల్ అద్భుతమైన సహకారం అందించారని అన్నారు,ఈ రోజు మొత్తం 65 విద్యార్థులు రక్తదానం చేసారని,ఇందులో 23 మంది విద్యార్థినులు మొదటి సారి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అద్దాల మాట్లాడుతూ,ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని,రక్తదానం చేయడం వల్ల రక్త కణాలు పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని,మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని,రక్తం శరీరమంతటికీ ఆక్సిజన్ మరియు పోషకాలను తీసుకువెళుతుందని,రక్తం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది మరియు గాయాలను నయం చేయడానికి సహాయపడుతుందని,మన శరీరంలో ఎర్ర రక్త కణాలు దాదాపు 120 రోజులు జీవిస్తాయనరక్తదానం చేయడం వల్ల మీ బలం తగ్గదని,కనీసం 17 సంవత్సరాలు



నిండి,కనీసం 50 కిలోల బరువు ఉండి, ఆరోగ్యంగా ఉన్న ఎవరైనా ప్రతి 56 రోజులకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారుడా.శిరంగు దొరబాబు మాట్లాడుతూ,రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు, దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని,రక్తదానం చేయడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుందని, అదనపు కేలరీలు బర్న్ అవుతాయని, కొలెస్ట్రాల్ తగ్గుతుంది మరియు ఒత్తిడి తగ్గి మానసిక శ్రేయస్సు పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదిత్య విద్యాసంస్థల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు,కళ్యాణ్,కాకినాడ ఐడిఎ సభ్యులు ,ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాని స్మార్ట్ మిటర్లను వ్యతిరేకించండి. ప్రజా సంఘాలు

**- 28న విద్యుత్ అమరవీరుల నివాళి అర్పించాలని పిలుపు**

కాకినాడ, ఆగస్టు 23 (నిజం ప్రతినిధి): రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్కిం వర్కర్లు, పారిశ్రామిక కార్మికులు ఆదాని విద్యుత్ మిటర్లను వ్యతిరేకించాలని కచేరిపేట సిఐటియు కార్యాలయంలో దువ్వ శేషాబాబ్జి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం కాకినాడ జిల్లా ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేవస్ శ్రీనివాస్, రైతు కూలిసంఘం నాయకులు వల్లూరి రాజబాబు, ఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, పంచాయితీ కార్మిక సంఘం నాయకులు రఘువులు మాట్లాడుతూరాష్ట్రంలో ఆదాని స్మార్ట్ మీటర్ల బిగింపుద్వారా కరెంటు చార్జీల పెంపునకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధంచేసిందన్నారు. పేరుకు స్వచ్ఛందం అంటున్నా, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార దుకాణాలకు నిర్బందంగా బిగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన విద్యుత్ చార్జీల తగ్గింపు హామీకి భిన్నంగా ప్రిపేయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతీ వినియోగదారుడి నుండి ఆదాని స్మార్ట్ మీటర్కి18వేల రూపాయలు దఫా దఫాలుగా వసూలు చేస్తారని, అసలు మీటరు బాగా పనిచేస్తూన్నప్పుడు కొత్తగా ఆదాని స్మార్ట్ మీటర్ బిగింపు



దేనికని ప్రశ్నించారు. ప్రజలకు అవగాహనలేని చోట్ల బిగించిన స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ బిల్లులు పెరుగుతున్న అంశాన్ని గుర్తుంచుకోవాలని ప్రజలకు సూచించారు. సర్దుబాటు చార్జీల (ట్రూఅప్ చార్జీల) పేరుతో ఇప్పటికే 36వేల కోట్లు వేసినది చాలక మరొక 12 వేలకోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఆదాని మీటరు వేయించుకోమని అడిగితే వద్దని చెప్పాలని కాకినాడ ప్రజానీకానికి పిలుపునిస్తూ 27వతేది వరకు మండల కేంద్రాలలో, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించాలని, 28వతేది అన్ని మండల కేంద్రాల్లో బషీర్ భాగ్ కాల్పుల్లో మరణించిన విద్యుత్ అమర వీరులకు నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు టి.రాజా, జి.చిట్టిబాబు, పీవోడబ్ల్యు నాయకురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలో ట్రైనింగ్ అయిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 23 :– కాకినాడ ప్రభుత్వ ఐటిఐ లో శిక్షణ పొంది మెరిట్ లో 20 మంది విద్యార్థులు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో వివిధ ప్రసిద్ధ కంపినీలలో ఉద్యోగాలు పొందిన సందర్బంగా వారికి కాకినాడ గోడారి గుంట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మేమెంటూలు ఇచ్చి అభినందనలు తెలిపిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ సందర్బంగా గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ వర్మ ఆధ్వర్యంలో ప్లేసెమెంట్ వచ్చిన వారికీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్



అందించారు... ఈ కార్యక్రమం లో ఐటీఐ కాలేజీ లెక్చరర్స్, నాయకులు పాల్గొన్నారు..

# రోడ్లపై రక్త పరీక్షలు ఆపండి ఎంఎచ్ పి ఎస్

ఆదోని ఆగస్టు23 (నిజం న్యూస్) అపోలో ఫార్మసీ పేరిట రోడ్ల పక్కన రక్త పరీక్షలు చేయడాన్ని రోడ్డుపై మెడికల్ షాపు ఉత్పత్తులను అమ్మడాన్ని నిషేధించాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరపున వైద్యాధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.శనివారం ఎంఐజి పార్కు కాలువ పక్కన క ఒక వ్యక్తి అపోలో ఫార్మసీ కోటు వేసుకొని కొందరికి రక్త పరీక్షలు చేయడం ప్రశ్నించగా, అక్కడున్నవారు ఇక్కడ ఇలా చాలారోజులుగా రక్త పరీక్షలు చేశాడని చెప్పారు .దానికి నేను ప్రశ్నించగా అతడు జవాబు చెప్పలేదు. కావున ప్రభుత్వ వైద్య అధికారులు అపోలో పై చర్యలు తీసుకోవాలని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం. ఇలా రోడ్ల పక్కన రక్త పరీక్ష చేయడం నేరం. రక్త పరీక్ష అనేది పరిశుభ్రమైన వాతావరణంలో చేయాలి గాని ఇలా కాలువల పక్కన కాదు అని మనవి చేసుకుంటున్నాను. ఇలాగే జరిగితే మరి రక్త పరీక్ష చేసుకున్న వారికి ఏదైనా అనారోగ్యం సంభవిస్తే దీనికి బాధ్యత ఎవరు అని వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నామన్నారు. అదేవిధంగా అపోలో ఫార్మసీ తన షాపు ముందు మెడికల్ షాప్ లోని ఉత్పత్తులను అమ్మడాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మెడికల్ షాపులు కూరగాయలు తినుబండారాలు అమ్మే



షాపులుగా తయారయ్యాయని. ఇలా రోడ్లపై దుమ్ము దూళిలో ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు అమ్మడం ఎంతవరకు సమంజసమని వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నాము. కాబట్టి అపోలో ఫార్మసీ పేరిట జరుగుతున్న ఈ అనారోగ్యకర వ్యాపార సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని మరొక్కసారి డిమాండ్ చేశారు

# వైసీపీ బాధితులకు కూటమి ప్రభుత్వం అండ..

**- డి సి సి బి ఛైర్మన్ జిల్లా "అధ్యక్షుడు తుమ్మల రామస్వామి ( బాబు)"**

కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 23 :– గత వైసిపి ప్రభుత్వం లో మోసపోయిన గృహ నిర్మాణ ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు కూటమిప్రభుత్వం అండగా ఉంటుందని డిసిసిబి ఛైర్మన్ జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామాస్వామి ( బాబు) భరోసా ఇచ్చారు ఆ పార్టీ సమన్వయకర్త మంచం సాయిబాబా అధ్యక్షతన బాధితులతో సమావేశం నిర్వహించారు టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమార్ స్వామి, కంటే జగదీష్, మోహన్ ( బాబు), సరోజ వాసు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వంతో బాధితుల తరుపున తాము కూడా ఉద్యమించి పోలీసు కేసులు ఎదుర్కొన్న విషయాన్ని బాబు గుర్తు చేశారు తాను ఎమ్మెల్యే చినరాజప్ప ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేకృష్టాన్ని అన్నారు అప్పటివరకు లబ్ధిదారులు సమయ



సమయమనం పాటించాలన్నారు అత్తిలి కృష్ణ (27వ వార్డు జనసేన నాయకుడు ), తుమ్మల ప్రసాద్, చిన్న బాబు, జురజ్, పెంకె వెంకటలక్ష్మి , చోడిశెట్టి ఇందిరా, రాయుడు శ్రీదేవి, పన్నీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ సైన్స్ లో ఉమ్మడి తూ.గో. జిల్లాలో మూడవ స్థానంలో నిలిచిన మోడరన్ లెక్చరర్ శివ అమ్మిరాజు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)ఆగష్టు 23.. నిజం చెపుతాం న్యూస్.. శుక్రవారం ప్రకటించిన డి.ఎస్.సి మెరిట్ జాబితాలో మోడరన్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి,ప్రస్తుతం మోడరన్ జూనియర్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న చల్లా శివ అమ్మిరాజుకి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఫిజికల్ సైన్స్ విభాగంలో మూడవ స్థానం దక్కినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా శివను మోడరన్ అధినేత జి. వి. రావు శనివారం కాలేజీ ప్రాంగణంలో అభినందించారు. శివకు అకాడమిక్ డైరెక్టర్స్ కె. సాయిరాం చౌదరి,ఎ.రమాదేవి, ఆర్ ఉమాదేవి,జూనియర్



కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్,వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్ మోడరన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నాలుగవ సెమిస్టరు నందు సత్తా చాటిన మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. ఆగష్టు 23..నిజం చెపుతాం న్యూస్... శనివారం ప్రకటించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలోని లయన్ జి.వి.రావు డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ... ప్రతి సెమిస్టర్ నందు తమ బిఎస్సీ, బీకాం విద్యార్థులు 9 పాయింట్స్ పైన జీపీఏ సాధిస్తూ విజయ పరంపర కొనసాగిస్తున్నారన్నారు..డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... అత్యుత్తమ బోధనా విధానం, సమర్థవంతమైన విద్యా ప్రణాళిక ద్వారా తాము ఈ ఫలితాలు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్




లయన్‌జి. వి. రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి,మోడరన్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది అభినందించారు.

# క్షత్రియ మహిళలు ఆరో వారికోసం...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఆగస్టు 23 :- మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి. క్షత్రియ మహిళలు..నేడు మహిళలు అన్ని రంగాల్లోను రాణించవచ్చునని చైతన్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ కలిదిండి బదరీలక్ష్మీ అన్నారు. స్థానిక గాంధీనగర్ క్షత్రియ పరిషత్ కమ్యూనిటీ హాల్లో శనివారం క్షత్రియ పరిషత్ మహిళా విభాగం 6వ వార్షికోత్సవ విజయోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళా ఆరోగ్యంగా ఉండే ఆ కుటుంబం , సమాజం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు ఇంటి పనులే కాకుండా వివిధ రంగాల్లోను ప్రస్తుతం రాణిస్తున్నారన్నారు. వీఎస్‌లక్ష్మీ కళాశాల మేనేజింగ్ డైరక్టర్ సంధ్య మాట్లాడుతూ క్షత్రియ మహిళా విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలి అధ్యక్షురాలుగా తాను పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. క్షత్రియ మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని మనకు అవసరమైనప్పుడు ఆయా రంగాలకు చెందిన వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. క్షత్రియ మహిళా విభాగం అధ్యక్షురాలు పెన్మత్స పార్వతి మాట్లాడుతూ తమ సభ్యులు అందిస్తున్న%యా%సహాయ సహకారాలు, సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలతో పరిషత్‌ను అని విధాలా ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. నిరుపేదలైన క్షత్రియ కులానికి చెందిన విద్యార్థులకు ప్రతీ ఏటా క్రమం తప్పకుండా స్కాలర్ షిప్‌లుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు దీని ద్వారా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్షత్రిమ మహిళా విభాగం కార్యదర్శి ఇందుకూరి దేవి వర్మ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని మరెంత విస్తరించనున్నట్లు చెప్పారు. నూతన సభ్యులు ఆహ్వానించి మరెన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్షత్రియ మహిళల వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించారు. వినాయక చవితి సందర్భంగా సభ్యులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల పార్వతి, వాత్సవాయి లక్ష్మీదేవి, శేషుకుమారి పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం







- సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు
- ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుంది
- సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి
- సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాలి
- సమాచార కమిషనర్ వైష్ణవి మెర్ల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 23 (నిజం చెపుతాం) శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల హాజరయ్యారు.జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)(బి) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు.వైష్ణవి మెర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారుసమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓ లు ఏపీఐవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం -2005 పెండింగ్ అప్పీళ్లను త్వరగా పూర్తి చేయాలి..

**- రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు,బొరెడ్డి అయోధ్య రెడ్డి,వైష్ణవి**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 23 (నిజం చెపుతాం)శనివారం జిల్లా కలెక్టరేట్లో పి ఐ ఓ లు, ఏపీఐవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కమిషనర్లు మూడు విభాగాలుగా వివిధ శాఖలకు సంబంధించి 83 సమాచార హక్కు పెండింగ్ అప్పీళ్లను దరఖాస్తుదారుల సమక్షంలో పరిశీలించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి సంబంధిత పిఐఓలకు పరిష్కరించే దిశగా సూచనలు చేశారు.

# ఖిల్లా షాపూర్ కోట ఉత్తర ముఖ ద్వారం వాస్తు ప్రకారం ఏర్పాటు చేయాలి,

**- ఖిల్లాస్పూర్ గ్రామస్తులు సర్దార్ సర్వాయి పాపన్న సంఘం కు విన్నపం**




మేడ్చెల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెబుతాం)ఖిల్లా షాపూర్ సర్దార్ పాపన్న మహారాజ్ ఖిల్లా ముఖద్వారాము ఉత్తర%శీ% లేదా తూర్పు నుండి ఏర్పాటు చేయాలని ఖిల్లా షాపూర్ గ్రామస్తుల సూచన మేరకు శనివారం సర్దార్ సర్వాయి పాపన్న సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ కోటను పరిశీలించారు. నైరుతి ఎంట్రెన్స్ కోటకి మంచిది కాదని కోట అభివృద్ధి జోప్యం జరుగుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ, మెయిన్ ఎంట్రెన్స్ నార్త్ ఈస్ట్ నుండి ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయడం వల్ల పాపన్న పరిపాలించిన ఖిల్లా కు సరైన రీతిలో అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులతో చర్చించారు కార్యక్రమంలో పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సంఘం అధ్యక్షుడు ఈ విషయాన్ని తొందర్లో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ మద్దతు తెలుపడానికి వచ్చిన బిఆర్ఎస్ ఎక్స్ ఎంపీపీ యాట కుమార్ గౌడ్ శంకర్ రాహుల్ గౌడ సంఘాలు బహుజన సంఘాలు పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ కాలనీ సంక్షేమ సంఘం సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఖాబ్జా కు యత్నం





**- వినాయకుని పేరుతో కాలనీ రోడ్డునే మింగేస్తున్న సెక్రెటరీ**
**- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- సంక్షేమ సంఘం కొందరి సహకారంతో సెక్రటరీ స్వంత నిర్ణయాలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)నగరంలో భూముల రేట్లు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో కబ్జాదారుల కన్ను ప్రభుత్వ స్థలాలు,ప్రభుత్వ రోడ్డు నువ్వు ఆక్రమించడం అందరికీ అలవాటైపోయింది ఈ క్రమంలో స్థానికులను భయభ్రాంతులకు గురి చేయడం, అధికారులను మభ్య పెట్టడం ద్వారా తమ ఆక్రమణలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గణేశుని పేరు తో అయితే ఎవరూ పట్టించుకోరన్న ఉద్దేశమో లేదా ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరన్న భావనతోనే కాలనీ సంక్షేమ సంఘం కొందరి సహకారంతో ఏకంగా పెద్ద స్థలాన్నే కబ్జా చేయాలనే నేను కాలనీ సెక్రెటరీ ఐతే ఎవ్వరు ఏమనరు అనే ఉద్దేశం తో కానీ కబ్జా మాత్రం ఇచ్చాక్కగా చేయాలని ఆలోచనతో తొలుత షెడ్లు నిర్మించి ఇప్పుడు వాటిని తొలగించి శాశ్వత కట్టడాలు నిర్మించి పిల్లర్లు కూడా వేశాడు. ఈ అక్రమ నిర్మాణాల వైపు ఎవరూ కన్నెత్తి చూడకుండా అధికారంలో ఉన్న ప్రభుత్వ ప్రజాప్రతినిధుల పక్క ప్లాన్ ఏర్పాటు చేస్తుంటాడు.భక్తి తో వెళ్తే ఎవ్వరు ప్రశ్నంచే వారే ఉన్నారు, గుడి తో మొదలు పెట్టి కాలనీ రోడ్డునే మింగాలనే ప్రయత్నం చేస్తున్నాడు.ఇటు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారు.ఈ నేపథ్యంలో తమ కండ్ల ముందే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు అని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ గా ఎల్లగౌని ప్రకాష్ గౌడ్,

**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 23 (నిజం చెపుతాం)భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశంలో ఎల్లగౌని ప్రకాష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి పెద్దల సమక్షంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ లు ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు బి



చారి,ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నేని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గొరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకుని అందర్నీ కలుపుకొని ముందుకెళ్తారని అన్నారు

# అమావాస్య -అన్నదాన కార్యక్రమం..

**- శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, ఆగస్ట్ 23 / నిజం చెపుతాం న్యూస్ :శ్రీ వాసవి కాన్యక పరమేశ్వరి సేవ కమిటి నేరేడుచర్ల వారి అద్వర్యంలో ఈ రోజు అమావాస్య సందర్భంగా " మహా అన్నదానం " దాదాపు 500 మందికి జరిగింది . దాతల సహాయ సహకార లతో జరిగినది. కావున దాతలందరికి మిద్వారా ప్రత్యేక దాన్యవాదములు తెలియచేయుచున్నా ఈ కార్యక్రమంలో . సోమప్ప దేవస్థాన మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, ఊటుకూరి నటరాజు, కందిబండ శ్రీనివాసరావు,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జులరి అశోక్, భువనగిరి అంజయ్య. పోతుగంటి సత్యనారయణ, పాలువాయి కృష్ణమూర్తి,నీలా శ్రీనివాస్ చెరుకు రాము,గుంటూరు శ్రీనివాసు,నోముల రామారావు,పాలువాయి గోపాలకృష్ణ, వీరవెల్లి




శ్రీనివాస్, పైడిమర్రి వాసు,కంది బండ రవి,కొత్తరాము, వజ్రపు చిన్న వెంకటేశ్వర్లు, వుటుకురి చిన్న సైయిదయ్య,కంది బండ సైయిదయ్య, చెక్క గురునాథం, అనిల్ గుప్త, పాల్గొన్నా వారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెన్షన్ విద్రోహ దినోత్సవం

**- అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన.**

నేరేడుచర్ల, ఆగష్టు 23/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినందించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కర్నాటి శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న,నరేందర్, అంజయ్య, నరసింహ చారి, సునీత, ప్రసాద్,వీరు,వెన్నెల, అధ్యాపకేతర సిబ్బంది అన్వేష్,



సుశాంత్,వెంకన్న, జాన్ ఆఫ్ ఖాన్, దుర్గయ్య, మహమూద బేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల కు మా భూములు ఇవ్వం

**- ఆర్డీఓ కార్యాలయం ముందు రైతుల నిరసన**

హుజూర్‌నగర్,ఆగస్టు23,(నిజం చెపుతాం).హుజూర్ నగర్ పట్టణంలోని మఠంపల్లి రోడ్ మగ్దూంనగర్ వద్ద సర్వే నెంబర్ 1041 ఉన్న భూమిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ కు మంజూరు చేసిన వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం భూ సర్వే చేస్తున్న అధికారులను 1041 సర్వేలో ఉన్న భూమిలో సాగు చేసుకుంటున్న రైతులు శనివారం అడ్డుకున్నారు. వ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు ఎట్టి పరిస్థితుల్లో మా భూములు ఇవ్వామన్నారు. 1041 భూములలో అరెకరము, ఎకరం, రెండు ఎకరాలకు మించిన రైతులమే సాగు చేసుకుంటున్నామని, మేము సుమారు 60 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం సాగిస్తున్నాము. నాగార్జునసాగర్ ఎడమ కాలువ విడుదలైనప్పటి నుండి మా తాతలు తండ్రులు ఆ కాలం నుండే వారు వ్యవసాయం చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు మేము ఆ భూమిని సాగు చేసుకుంటూ మా ఆడపిల్లలకు కట్న కానుకలు రూపంలో వాటిని వరకట్నంగా ఇచ్చాము. కొందరు ఏదైనా జబ్బు చేసినప్పుడు ఆస్పటల్ కు బిల్లుల కొరకు ఆ భూమిని బ్యాంకులలో తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకొని అప్పుల బిల్లులు చెల్లిస్తున్నాము, మా తాతలు తండ్రులకు, తండ్రులు మాకు, మేము మా కొడుకులకు, వారసత్వ భూమిగా వాటిని పంచి ఇస్తున్నాము, ఇప్పుడు ఆ భూమిని కోల్పోయినచో మా కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డపాలు అయ్యే పరిస్థితి ఉంది. ఉ



త్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిచి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి గా బాధ్యతలు చేపట్టినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. కానీ మా భూములకు నష్టపరిహారం చెల్లిస్తామని, అన్యాయం చేయబోమని చెబుతున్నారు కానీ ఆ భూములు మేము ఒక్కసారి కోల్పోయినచో మరలా భూములు ఎక్కడ కొనలేని పరిస్థితి ఉన్నదని మా రైతులందరి పై దయవుంచి వ్యవసాయ యూనివర్సిటీని వేరే చోటకు మార్చాలని కోరుతున్నామన్నారు. లేని యెడల మాకు సావే శరణ్యం అని మందు డబ్బాలు పట్టుకుని తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల ముందు నిరసన చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1041 లో సాగు చేసుకుంటున్న రైతులు పాల్గొన్నారు.

# మన కోదాడ సెలబ్రేషన్ ప్రైవేట్ థియేటర్ గ్రాండ్ ఓపెనింగ్

**- తక్కువ ఖర్చుతో బర్త్ డే లకు ఈ థియేటర్ లు ఎంతో మేలు..**

**- టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, కారింగుల అంజన్ గౌడ్-**

కోదాడ, ఆగస్టు 23 ( నిజం చెపుతాం )కోదాడ దిన దిన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మన కోదాడ సెలబ్రేషన్ ప్రైవేట్ థియేటర్ బర్త్ డే లకు చిన్న చిన్న పార్టీలకు అతి తక్కువ ఖర్చు తోటి ప్రజలకు అందుబాటులోకి తేవడం కోదాడ అభివృద్ధికి నిదర్శనమని టిపిసిసి డెలిగేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్ లో ఇవి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ థియేటర్ సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్ లు పాల్గొని థియేటర్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ పట్టణం దినదినం అభివృద్ధి



పథంలో ముందుకు పోతుందని ఇలాంటి థియేటర్ లు పట్టణాలలో ఏర్పాటు చేయటం వలన ఈ సెలబ్రేషన్స్ చేసుకునే వారికి తక్కువ ఖర్చుతో అన్ని వసతులు అందుతాయని అన్నారు. ఇట్టి అవకాశాన్ని కోదాడ పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, కొండల్ రెడ్డి, డేగ శ్రీధర్, దావల్, ముస్తఫా, రిటైర్డ్ టీచర్స్ మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ - వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 23 నిజం చెపుతాం న్యూస్ అమావాస్య అన్న వితరణ (అన్నదానం) దాతల సహకారంతో 450 మందికి జరిగినది ఈ కార్యక్రమం హుజూర్నగర్ %ూ×% బండి మోహన్ యాదవ్ గారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రమం వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు మాట్లాడుతూ గత 8 నెలల నుండి అన్న వితరణ (అన్నదానం)కార్యక్రమం ప్రతినెలా జరుగుతుంది సేవా కార్యక్రమంలో ఎన్నో సేవా కార్యక్రమంలో చేసినాముబీప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ ఓరుగంటి నాగేశ్వరరావు ఊరే ఇందిర వెంకయ్య బూరుగు శ్రీనివాసరావు వరగాని శ్రీనివాసరావు ఉ ప్పలంచు సతీష్ దాస నాగేశ్వరావు మట్టపల్లి శ్రీమన్నారాయణ పెండ్యాల నాని దోర్నాల దయాకర్ కాలంగి చిన నరసింహారావు గెల్లి పురుషోత్తం గుడిపాటి ప్రవీణ అత్తలూరి నరసింహారావు కామిశెట్టి కళావతి స్వామి శ్రీనివాసరావు పారేపల్లి సత్యనారాయణ స్వామి గోపి నిత్యశ్రీ చిలంచేర్ల గీత ఆనంద్ , స్రవంతి, పావని, సుభాషిణి, మౌనిక, శ్యామల, వెంకటలక్ష్మి, ఇందిరాసోమిశెట్టి సాంబశివరావు వాణి రాజేశ్వరీ , కళావతి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్ పై అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

హుజూర్ నగర్ ఆగస్టు 23 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ బీసీల రిజర్వేషన్ పట్ల అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస మాట్లాడుతూ బీసీలకు 42/ శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అని బిసి బిల్లుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో పార్టీల పరమైన వైరుధ్యాలతో బీసీలకు అన్యాయం చేయవద్దని ఆయన కోరారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగపరంగా అందవలసిన వాటా అందలేదని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీల పట్ల సముచితమైన నిర్ణయం తీసుకొని రిజర్వేషన్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం జాతీయబీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎరగని గురుస్వామి గౌడ్, గోపాలపురం యూత్ అధ్యక్షుడిగా చికూరి అశోక్ గౌడ్, హుజూర్నగర్ పట్టణంలోని 20 వార్డు అధ్యక్షుడిగా గొట్టే ఆంజనేయులు, 28 వ వార్డు ప్రధాన కార్యదర్శిగా ఆవుల వెంకటేశ్వర్లు గౌడ్ ను, 26వ వార్డు అధ్యక్షుడిగా సంగిశెట్టి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ



నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి రావూరి ఇందిరమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్ , లక్కవరం గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి మధు,వార్డు మహిళా అధ్యక్షులు ముత్యం నాగమణి, సురభి వాణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ, కంచర్ల కుంట్ల లలిత, గంజి శివ, కొట్టు శేఖర్ ,శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, హనీఫ్, వేముల అఖిల్, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, నిమ్మన గోటి శివ,మేకల సైదయ్య, శివ, కర్నే కృష్ణ, పిల్లి శివ, జక్కుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి






**- న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహన్, మారుతీ ప్రసాద్, ఆయేషా సరీనా**

హుజూర్ నగర్ ఆగస్టు 23 నిజం చెపుతాం న్యూస్ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చింది అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా కష్టాలు





హుజూర్నగర్ మండలం ఆగస్టు 23 నిజం చెప్పుతాం న్యూస్ (రూరల్)%అ% హుజూర్నగర్ మండలం వేపల సింగారం బూరుగడ్డ మాచారం లింగగిరి ప్రతి గ్రామంలో సొసైటీల పరిధిలో యూరియా కోసం క్యూ లైన్ కడుతున్నారు ఒక్కొక్క సంఘం 220 బస్తాలు యూరియా వస్తే ఆధార్ కార్డుకు రెండు చొప్పున ఇచ్చినా గాని సగం మంది రైతులు అందలేదు సంఘాలవారు కూడా ఒక్కొక్క రైతుకు ఆధార్ కార్డు కి రెండు అని చెప్పి అధికారం ఉన్న నాయకులు 20 నుంచి 30 బస్తాలు వేసుకొని పోతున్నారు వాళ్ళు అడిగే వారు లేరు వాళ్ళు చెప్పింది వేదంగా నడుస్తున్నది సామాన్యులు మాత్రం ఏమి చేయలేకపోతున్నారు ఏంది అని అడిగితే పదిమంది ఆధార్ కార్డులు పెట్టినారు అని చెబుతున్నారు సామాన్యుడికి మాత్రం ఒక యూరియా బస్తా కూడా అందక ఇబ్బందులు పడుతున్నారు అని రైతులు వాపోతున్నారు రైతులు పడుతున్న కష్టాలను అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు యూరియా కొరత లేకుండా సంఘాలకు త్వరగా పంపించి ఈ సమస్యను తీర్చగలరని రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# పుడమి తల్లి బిడ్డలు, ప్రకృతి సోదరులు ఎద్దుల జాతర లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- జిల్లా కలెక్టర్ రాజర్ష షా, ఎస్పి అఖిల్ మహాజన్**

నియోజకవర్గంలోనీ ఆగస్టు 23,(నిజం చెబుతాం%ఋ%) తాంసి మండల కేంద్రంలో పొలాల అమావాస్య సందర్భంగా ప్రభుత్వం ఆద్య కళా మ్యూజియం వారి సమన్వయంతో నిర్వహించిన పుడమి తల్లి ముద్దు బిడ్డల జాతర రైతు జాతర (పొలాలు) పండగకు ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ . ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పుడమితల్లి ముద్దు బిడ్డలు, రైతు కుటుంబంలో సగ భాగంగా జీవించే ఎద్దుల పండగకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎద్దుల పండుగ ఇంత గొప్పగా నిర్వహించడం తెలంగాణ రాష్ట్రంలోనే తొలి సారిగా మన నియోజకవర్గంలో జరిగిందని తాంసి పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాజర్ష షా కలెక్టర్, జిల్లా ఎస్పీఅఖిల మహాజన్ గార్లతో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ఆడే గజేందర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు





నేరడిగొండ ఆగస్టు 23,(నిజం చెబుతాం) బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ జన్మదిన వేడుకలు శనివారం నేరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు హాజరైయ్యారు. ముందుగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ గా బయలుదేరి అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా సభ స్థలానికి చేరుకొని ఆడేగజేందర్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వచ్చే జన్మదిన రోజు వరకు బోథ్ లో అన్ని సర్పంచ్ ఎంపిటిసి జెడ్పిటిసి స్థానాలను కైవసంచేసుకోని బహుమతి గా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్



**- సీఐ వేణుగోపాల్ రావు...**

మాడ్గుల ఆగస్టు 23 (నిజం చెపుతాం):మండల పరిధిలోని అన్ని గ్రామాల డీజే నిర్వాహకులకు డీజే వలన ప్రజలకు కలిగే అంతరాయం గురించి పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ వేణుగోపాల్ రావు,ఎస్సై రాఘవేంద్ర గౌడ్ లు వారికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ నెలలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు గాని,దసరా ఉత్సవాలలో డీజే ఏర్పాటు చేయకూడదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోబడుతుందని వారిని హెచ్చరించారు.కౌన్సిలింగ్ అనంతరం తాసిల్దార్ వినయ్ సాగర్ ముందు బైండోవర్ చేసి లక్ష రూపాయల సొంత పూచి కత్తుతో పంపించినట్లు సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# "హై-లైఫ్" ఫ్యాషన్ తేదీ పోస్టర్ ఆవిష్కరణ




సోమాజిగూడ, ఆగస్టు 23 (నిజం చెప్తాం): అతిపెద్ద ఫ్యాషన్ %డ% లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ బ్రాండ్ "హైలైఫ్ ఎగ్జిబిషన్" తన ఫెస్టివల్ సీజన్ ప్రత్యేక ప్రదర్శనను పరిచయం చేయడానికి సిద్ధంగా ఉంది, ఇది అద్భుతమైన ఫెస్టివల్ వేర్, ఫ్యాషన్ వేర్, జ్యువెలరీ, డిజైనర్ వేర్, లైఫ్‌స్టైల్ %డ% మరిన్నింటిని ప్రదర్శిస్తుంది, ఇది 29, 30, 31ఆగస్టు తేదీలలో హైటెక్ సిటీలోని నోవోటెల్ హెచ్ఐసిసి లో జరుగుతుందని. అత్యంత ప్రసిద్ధ, అత్యంత ప్రియమైన జీవనశైలి, పండుగ, వివాహాది షాపింగ్ కోసం అతిపెద్ద ఎగ్జిబిషన్ బ్రాండ్‌లలో ఒకటైన హై-లైఫ్ ఎగ్జిబిషన్, ఫెస్టివల్ సీజన్ స్పెషల్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శిస్తుంది. క్రియేటివ్ పండుగ దుస్తులు, ఫ్యాషన్ దుస్తులు, జీవనశైలి దుస్తులు, బ్రైడల్ దుస్తులు, డిజైనర్ దుస్తులు, ఉపకరణాలు, ఆభరణాలు, లగ్జరీ, డెకర్, మరిన్నింటిని ప్రదర్శిస్తుంది. హైలైఫ్ ఎగ్జిబిషన్ దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్, జీవనశైలి ఎగ్జిబిషన్, దీనికి కారణం దాని అగ్ర ఫ్యాషన్ లేబుల్‌లు, అగ్రశ్రేణి డిజైనర్లు, కళాత్మక సేకరణ, ఇది తప్పక సందర్శించాల్సిన ప్రదర్శనగా మారుతుంది. "హైలైఫ్ ఎగ్జిబిషన్"లో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ వేర్, ఫెస్టివ్ వేర్, వెడ్డింగ్ వేర్, ఫ్యాషన్ వేర్, డిజైనర్ వేర్, జ్యువెలరీ, యాక్సెసరీస్ మొదలైన వాటి అద్భుతమైన సేకరణ ఉంది. హై-లైఫ్ ఎగ్జిబిషన్ ఎక్స్‌క్లూజివ్ ఫ్యాషన్‌లపై దృష్టి సారిస్తుందని తెలిపారు.

# రోగుల పట్ల వైద్యులు.. అప్రమత్తంగా ఉండాలి



**- రోగులను పరామర్శించిన.. ఐటిడిఎ పిఓ.. బి రాహుల్**

చర్ల ఆగస్టు 23 (నిజంచెపుతాం) రోగుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పిఓ రాహుల్ వైద్యులకు సూచించారు మండల పర్యటనలో భాగంగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించారు. డెంగీ మలేరియా జ్వరాలపై ఆసుపత్రిలోని రోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డాక్టర్ రాంప్రసాద్ కు సూచించారు. అనంతరం రక్త నమూనాల సేకరణ రికార్డులను పరిశీలించారు ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి జ్వరం రావడంతో ఆసుపత్రిలో వైద్యం చికిత్సలు పొందుతున్నాడు విద్యార్థిని ఆరోగ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులు డెంగీ మలేరియా వ్యాధుల పట్ల భయపడవలసిన పనిలేదని ధైర్యంగా అడిగిన దానికి సమాధానం చెప్పాలని అన్నారు. ఆయన వెంట తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీ ఓ. వలి హజరత్. గ్రామపంచాయతీ ఇఓ. తోకల సురేష్.. తదితరులు ఉన్నారు



# గౌడ్ లకు వైన్స్ లల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే

**- రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు**

**- తెలంగాణా కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ**

సోమాజిగూడ, ఆగస్టు 23(నిజం చెప్తాం):కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో గౌడ్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని జీవో 93ను సవరించి వైన్సుల్లో 15 శాతం ఉన్న రిజర్వేషన్లు 25శాతానికి పెంచాల్సిందేనని లేకుంటే ఈనెల 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలంగాణా కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ హెచ్చరించింది. ఈమేరకు శనివారం హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో తెలంగాణా గౌడ కల్లుగీత వృత్తి దారుల సంఘం అధ్యక్షుడు ఐలి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాలరాజు గౌడ్తో పాటురాష్ట్రంలోని వివిధ సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎన్నో హామీలిచ్చారని జీవోల ద్వారా అయ్యే పనులు కూడా రేవంత్ ప్రభుత్వం చేయడం లేదన్నారు. 21 నెలల కాంగ్రెస్ పాలనలో గీత కార్మికులు చాలా మంది ప్రమాదశావత్తు మరణించారని వన్నెండు కోట్ల రూపాయల మేర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా





చెల్లించాల్సి ఉన్నా చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వైన్స్ ల్లో గౌడ్లకు 15 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని 30 శాతానికి పెంచే ఆలోచన ఉన్న క్రమంలో ఎన్నికలు వచ్చి అమలు చేయలేక పోయామన్నారు. అయితే ఇటీవల కొత్త మద్యం పాపులకు నోటిఫికేషన్ గోప్యంగా ఇచ్చారని 14వ తేదీ నాడు జీవో విడుదల చేస్తే 20న బయటకు వచ్చిందని అందులో గత ప్రభుత్వం కేటాయించిన 15 శాతంపైనా స్పష్టత లేకుండా ఉందని అలాగే మద్యం షాపుల దరఖాస్తు ఫీజును రూ.2 లక్షల రూ.3 లక్షలకు పెంచారని మండిపడ్డారు. గౌడ కులస్థులు ఆర్ధికంగా ఎదగకూడదనే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని చిత్తశుద్ధి ఉంటే 25శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఉమ్మడి కార్యాచరను శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈనెల 25న ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఆ తర్వాత 30న నదనం,ఖిలాషాపూర్లకు వందకార్లతో ర్యాలీ, ఆతర్వాత ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి, జిల్లాలల్లో గౌడ సంఘాల సభలు నిర్వహించి అనంతరం ఇందిరాపార్కు వద్ద గౌడమహా ధర్నా, ఆతర్వాత 5 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్లో గౌడ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గౌడ ఐక్యసాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, అఖిలభారత గౌడ సంఘం అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్, అనంతరాజుగౌడ్, దా మోదర్ గౌడ్, చీకటి ప్రభాకర్ గౌడ్, దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, తాళ్ల శ్రీశైలంగౌడ్, గోడవెంకటేష్ గౌడ్, బబ్బూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాలను కూల్చివేయాలి

**- కొల్లి అశోక్**

**- సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతిపత్రం అందజేత.**

**- పర్మిషన్ ఏమో వన్ ప్లస్ టూ కి, కడుతున్నదేమో వన్ ప్లస్ ఫైవ్, సిక్స్..**

**- అక్రమ నిర్మాణాలంటూ పేదలపైనే జులుం..**

**- ధనికులకు దాసోహం అంటున్న ప్రభుత్వ అధికారులు..**

**- అక్రమ నిర్మాణాలపై ఇంకెప్పుడు చర్యలు ?**

కల్లూరు ఆగస్టు 23 నిజం న్యూస్ ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని స్వాగత్ రెస్టారెంట్ నందు కొల్లి అశోక్ చౌదరి ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ (విఆర్ఎస్) కల్లూరులో అక్రమ కట్టడాలపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పేద ప్రజలు తినీ, తినక ఒక చిన్న రేకుల షెడ్డు నిర్మించుకోవాలంటే ఎన్నో అనుమతులు అడిగే మున్సిపల్ అధికారులు ధనికులకు మాత్రం ఇచ్చిన అనుమతులకంటే మూడు నాలుగు అంతస్తులు ఎక్కువ కడుతున్నా నోరు మెదపరు, కాలు కదపరు అంటూ ఆవేదన వెళ్ళగక్కారు. అనుమతి లేని కట్టడాలకు నిర్మాణదారులు పాల్పడుతుంటే నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ ఉంటున్నారు మున్సిపల్ అధికారులు అంటూ, ఆ కట్టడాలు పూర్తవుతున్న చూసి చూడనట్టు వదిలేస్తున్నారు అని మండిపడ్డారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పర్మిషన్ లేకుండా కట్టే అక్రమ కట్టడాలన్నీ కూల్చివేయాలంటూ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వ పాలనలో మొత్తం అవినీతిమయం జరిగిందని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇష్టారాజ్యంగా అనుమతులు ఇచ్చి ధనికులకు, రాజకీయ అండదండలు ఉన్నవారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, పర్మిషన్ ఇచ్చిన వన్ ప్లస్ టు కి బదులు పైన ఎన్ని నిర్మాణాలు పూర్తవుతున్న చోద్యం చూస్తున్నట్టు అధికారులు ఉన్నారని దుయ్యబట్టారు. అక్రమ కట్టడాలపై ఇంకెప్పుడు చర్యలు చేపడతారని పత్రికా ముఖంగా అధికారులను నిలదీశారు. అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు మీ



అనుమతులు ప్రకారమే నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అనేది అధికారులకు పర్యవేక్షణ ఉండదా అని ప్రశ్నించారు? అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పై మండిపడ్డారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు కళ్ళు తెరిచి అక్రమ కట్టడాలు కట్టే వారిపై చర్యలు తీసుకొని అలాంటి కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల





నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు...ఈ సమావేశంలో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి. సత్యనారాయణ, కొల్లు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మస్థలలో శవాలను పూడ్చిపెట్టానని చెప్పిన శానిటరీ వర్కర్ ఫేస్ ఇదే!

ధర్మస్థల కేసు దర్యాప్తులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఏళ్ల క్రితం అమ్మాయిలపై దారుణాలు జరిగాయని, మృతదేహాలను తానే పాతిపెట్టానని చెప్పి కలకలం రేపిన శానిటరీ వర్కర్, ఇప్పుడు సిట్ అధికారులనే తప్పుదోవ పట్టించిన ఆరోపణలతో అరెస్టయ్యాడు. అతను చెప్పిన సమాచారం పూర్తిగా అవాస్తవమని దర్యాప్తులో తేలడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, 1995 నుంచి 2004 మధ్య కాలంలో పలువురు అమ్మాయిలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని, ఆ శవాలను తన చేతుల మీదుగానే పాతిపెట్టానని శానిటరీ వర్కర్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చాడు. అతని సమాచారం ఆధారంగా అధికారులు అతను చెప్పిన ప్రదేశంలో తవ్వకాలు చేపట్టారు. అయితే, గంటల తరబడి శ్రమించినా అక్కడ ఎలాంటి మృతదేహాలు గానీ, మానవ అవశేషాలు గానీ లభించలేదు.

## సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులుగా చంద్ర నరేంద్ర కుమార్ ఎన్నిక



ఆగస్టు 23 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవంగా చంద్ర నరేంద్ర కుమార్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది,విద్యార్థి రాజకీయాల నుంచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులుగా ,సిపిఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గా,సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా గతంలో పనిచేసి ప్రముఖ న్యాయవాదిగా ఉన్న నరేంద్ర కుమార్ ప్రస్తుతం సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు గా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఏఐకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా,సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు,ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన రాష్ట్ర మహాసభల లో ఆయనను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గారికి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు రావు గారికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబీర్ పాషా గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గణేష్ విగ్రహం ఊరేగింపు సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి



**- ప్రజల క్షేమం కోసం అధికారుల నిర్ణయం**
**- ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్సై కాచిపూడి జగదీష్,**
**- ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్, రామలింగారెడ్డి ఎస్సై,**

తిరుమలాయపాలెం ఆగస్టు 23 నిజం చెబుతాం న్యూస్,,సాంప్రదాయాల్లో భాగమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు, భక్తిశ్రద్ధలనడుమ,ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం పోలీసు స్టేషన్లో,మండలానికి సంబంధించిన గణేశ్ విగ్రహాల నిర్వహణ కమిటీలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో జరుపవలసిన గణేష్ నవరాత్రుల్లో ఎలాంటి ఘర్షణలకు తావ్వివొద్దన్నారుగణేష్ నిర్వహణ కమిటీయొక్క వివరాలు మీ సేవా ద్వారా టీ.ఎస్.పోలీస్ పోర్టల్ ఆన్లైన్ అప్లికేషన్లో పక్కగ్గా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో డీడీ కట్టి, విద్యుత్ శాఖద్వారా గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్ పొందాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా,తిరుమలాయపాలెం మండలంలో మొత్తం40 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో ఒక్కొక్క సెక్టర్ కు 10గ్రామాల చొప్పున, నాలుగు సెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గణేష్ కమిటీ వారు వారి సెక్టర్ పరిధిలో నియమాలు పాటించాలన్నారు. సౌండ్ పొల్యూషన్ లో భాగంగా సమయపాలన పాటిస్తూ..మైక్ సెట్ లు నిర్వహించాలని తెలిపారు.ట్రాక్టర్ మరియు ఇతర వాహనాల్లో, గణేష్ విగ్రహం ఏర్పాటు చేసి ఊరేగింపు సమయాలలో, చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడే ప్రమాదం వున్నదని.అట్టి వాహనాలలో చిన్న పిల్లలను ఎక్కించరాదని సూచించారు.నిమజ్జనం సందర్భంగా, ఊరేగింపులకు డీజే అనుమతులు నిరాకరించడం జరిగిందని తెలిపారు. పక్కాగా నిమజ్జనం రూట్ మ్యాప్ ఇవ్వాలన్నారు. వాట్సప్ గ్రూపు ద్వారా గణేష్ కమిటీకి పోలీసువారి కో-ఆర్డినేషన్ ఉంటుందని గమనించాలన్నారు. భద్రతలో భాగంగా,ప్రతి గణేష్ మండపం వద్ద, తప్పనిసరిగా సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా..పోలీసు వారి సూచనలు పాటిస్తూ గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఆదేశించారు.స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్, ఎంపీడీఓ షేక్.సిలార్ సాహెబ్,అదనపు ఎస్సై రామలింగ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు. గణేష్ మండపాల నిర్వహణ కమిటీలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించాలి




**- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం**

భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెపుతాంన్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కాలేజిలో నిర్వహించడం జరిగినది. టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జిల్లా కార్యదర్శి జె. గణేష్. పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుముడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించే దగ్గర లేదని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ సభలో ప్రసంగించగా నాయకులు ఎ. లోకేష్ బి. ప్రశాంత్. రాజేశ్వరి ఉష. దీపిక. సాయి కిరణ్ ఎం. ఉపేందర్ తిలక్ ఆనంద్ పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో రేగ కాంతారావు స్టైలే వేరు..!

**- బీఆర్ఎస్ బలోపేతానికి ప్రత్యర్థుల ఊహకందని ఎత్తుగడలు**
**- వేరే పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి జాయినింగ్స్ లో ఆయన వ్యూహాలు నెక్స్ట్ లెవల్**
**- కాంగ్రెస్ బలమైన నేతలు త్వరలో బీఆర్ఎస్ లో చేరనున్నారు.**
**- జిల్లాలో బీఆర్ఎస్ కు పూర్వవైభవం తెచ్చేందుకు రేగా అడుగులు**
**- కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ వైపు చూసేలా ఆపరేషన్ ఆకర్ష్ కు పదును**
**- ఇప్పటికే పలు పార్టీల నేతలతో సంప్రదింపులు**
**- త్వరలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 23 (నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం నిస్తేజం ఆవరించిన బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యర్థి పార్టీల అబద్ధాల మాటలకు బీటలు బారిన జిల్లా గులాబీ కోటకు మరమత్తులు చేయడంపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగన్న దృష్టి సారించారు. పార్టీ నేతలను సమన్వయం చేయడం, పార్టీ కార్యకర్తల్లో మనోధైర్యం నింపడం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ, కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం వంటి కార్యక్రమాలు రూపుదిద్దు కుంటున్నాయి. ముఖ్యంగా ప్రధాన ప్రత్యర్థి పార్టీలను నిస్తేజపర్చి బీఆర్ఎస్ లో ఉత్తేజం నింపేలా రేగ కాంతారావు వ్యూహరచన చేస్తున్నారు. నిజానికి భద్రాద్రి జిల్లాలో రాజకీయంగా రేగా కాంతారావు స్టైలే వేరు. బీఆర్ఎస్ బలోపేతానికి ఆయన రచించే ఎత్తుగడలు ప్రత్యర్థుల ఊహకందని విధంగా ఉంటాయి.వేరే పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి జాయినింగ్స్ లో ఆయన వ్యూహాలు నెక్స్ట్ లెవల్ అని ప్రత్యర్థులే మెచ్చుకున్న సందర్భాలు కోకొల్లలు.ప్రస్తుతం ఆయన జిల్లా అధ్యక్షుడుగా బీఆర్ఎస్ కు పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్ వైపు చూసేలా ఆపరేషన్ ఆకర్ష్ కు ఆయన పదును పెట్టారు.ఇప్పటికే పలు పార్టీల నేతలతో సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఇందులో భాగంగా కాంగ్రెస్,బీజేపీల నుంచి బీఆర్ఎస్ లోకి పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా రేగా కాంతారావు పావులు కదుపుతున్నారు. తొలుత జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలను బీఆర్ఎస్ పార్టీ వైపు చూసే విధంగా చేయడం కోసం పావులు కదపడంలో సఫలీకృతులయ్యారు.రేగ కాంతారావుకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. కీలక నేతలు బీఆర్ఎస్ లో చేరడంలో ప్రధాన భూమిక పోషించిన రేగ కాంతారావు గులాబీ బాస్ కేసీఆర్ దృష్టినాకర్షించిన సందర్భాలు కూడా అనేకం తనదైన స్టైల్ లో ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులను బీఆర్ఎస్ లో చేర్పించడంపై దృష్టి సారించారు. ఇప్పటికే కాంగ్రెస్ లో తీవ్ర అసంతృప్తితో



ఉన్న పలువురు జిల్లా నేతలను రేగకాంతారావు సంప్రదించినట్లు సమాచారం. అధికారం లేనప్పుడు పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకొని మరీ పని చేసిన తమకు పార్టీ అధికారంలోకి వచ్చినా ఎలాంటి గుర్తింపు లేదని పలువురు కాంగ్రెస్ నాయకుల్లో పెద్ద ఎత్తున అసంతృప్తి వ్యక్తమవుతోంది. అలాగే ఎన్నికల హామీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పెల్లుబికుతున్న ఆగ్రహ జ్వాలలు, కేసీఆర్ పాలనే అద్భుతంగా ఉందని వ్యక్తమవుతున్న అభిప్రాయాలు చూసి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో ముందే బీ ఆర్ఎస్ లో చేరాలనే ఆలోచనతో ఉన్నారు.అలాగే జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంపీ ఒంటెద్దు పోకడలతో జిల్లాలో పలువురు కాంగ్రెస్ నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. అలాంటి వారందరికీ గాలం వేసి బీఆర్ఎస్ లో చేరేవిధంగా రేగ కాంతారావు చాపకింద నీరులా ఇప్పటికే పని ప్రారంభించారు. బీ ఆర్ఎస్ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పెద్ద ఎత్తున చేరికలు ఉండనున్నాయి.ఎప్పుడు ఎలా స్పందించాలి, ఎక్కడ ఏ నిర్ణయం తీసుకోవాలి అన్న దానిలో ఆయన ప్రత్యేకత స్పష్టమవుతోంది. స్థానిక సమస్యల పరిష్కారం నుండి పార్టీ కేడర్కు ఉత్సాహం నింపడం వరకు ప్రతీ విషయంలో కొత్త పంథా కనబరుస్తున్నారు.జిల్లా రాజకీయాల్లో కాంతారావు కదలికలు రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికర పరిణామాలకు దారితీయవచ్చని భావిస్తున్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా పిల్ల కాలువలు ఏర్పాటు చేసి జూలూరుపాడు మండలానికి తక్షణమే నీళ్లుఅందించాలి

ఆగస్టు 23 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బైకు ర్యాలీగా కొమరం భీం విగ్రహం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మరియు బిజెపి నాయకులు కలిసి ధర్నా నిర్వహించి అనంతరం స్థానిక సమస్యలపై తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానంగా జూలూరుపాడు మండలం వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ భూములకు సీతారాం ప్రాజెక్టు ద్వారా తక్షణమే కాలువలు ఏర్పాటు చేసి నీళ్ళు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేసినారు ఈ ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నీళ్లు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకి నీళ్లు ఇవ్వటం ఈ అన్యాయం,ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇల్లు ఇవ్వడం వేరే పార్టీ అయితే ఇల్లు ఇవ్వము అని చెప్పటం ఇది సిగ్గుమాలిన చర్య,ఇల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉన్నది,పార్టీల సంబంధం లేకుండా అర్హులైన పేదలందరూ కూడా పక్క గృహాలు ఇవ్వాలని కాంగ్రెస్



ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు కేంద్ర ప్రభుత్వం కావలసినంత యూరియా రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన కూడా,ఇంకా యూరియా సరిపోర్టర్లు లేదంటే కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల లో యూరియాని ఇస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి కప్పుపుచ్చుకోవడానికి యూరియా కొరత కేంద్ర ప్రభుత్వమే నేడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు వచ్చినా కూడా ఆ రాష్ట్రాల్లో యూరియా కొరత ఏర్పడుతుంది ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనకు నిదర్శనం,అర్హులైన అందరికీ పక్కా గృహాలు,పెన్షన్లు రేషన్ కార్డులు వెంటనే అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెల్లూరు కోటేశ్వరరావు డిమాండ్ చేసినారు ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులతో కలిసి రైతుల పొలాలకు వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగినది కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత హామీలతో గద్దెనెక్కినది ఇప్పటికైనా సరే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని చిలుకూరి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్,నున్న రమేష్, దుదుకూరు కార్తీక్,మిశ్రా సిరుపరపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,అన్నవరపు సత్యనారాయణ,నిమ్మటూరి రామారావు,ధారావత్ బాలకిషన్,భూక్య రాంబాబు, చరణ్,రవి,బిజెపి నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్(డి) పార్టీలో భారీ స్థాయిలో మహిళల చేరిక

**- రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం ఆగస్టు 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ (డీ )పార్టీలో భద్రాచలం నియోజకవర్గం నుండి, పినపాక నియోజకవర్గం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ (డి) తెలంగాణలో ప్రత్యామ్నాయ పార్టీగా దూసుకుపోతుందని, పార్టీ మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు దగ్గరగా ఉన్నదని భావించి పార్టీలో చేరుతున్నట్లుగా మహిళా సోదరీమణులు తెలియజేశారు మన నీళ్లు, మన నిధులు,మన నియామకాలు మనకు దక్కలే. తెలంగాణ వచ్చిందన్న పేరుకే గాని, తెలంగాణ ప్రతిఫలాలు తెలంగాణ ప్రజలకు అందలేదని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ 10 లక్షల కోట్ల లోటు బడ్జెట్ లో కూ రుకుపోయినదని, ప్రతి తెలంగాణ కుటుంబం పై ఐదు లక్షల అప్పు ఉన్నదని, మన రాష్ట్రం దివాలా తీసింది అని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్ర పెత్తందారీ వ్యవస్థ పోయినప్పటికీ తెలంగాణలో ఏ వ్యవస్థ సక్రమ మార్గంలో పనిచేయడం లేదని ఇంకా ఆంధ్ర పెత్తందారుల వ్యవస్థ నడుస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ ( డి) మేనిఫెస్టో నచ్చి పార్టీలో చేరిన సోదరీమణులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు. పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, మహిళలకు 40 శాతం



టిక్కెట్లు కేటాయిస్తామని, మహిళాసాధికారత మా పార్టీలో ఉంటుందని, మహిళలను అన్ని రకాలుగా ఆదుకుంటామని నరాల సత్యనారాయణ తెలియజేశారు

## ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**
**- గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి**
**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా




చేయాలని తెలిపారు.శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు